స్థాపితము 1925 రిజిస్టర్ నెం ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 90 : : హైదరాబాద్, శనివారం 8 - 4 - 1961 : : 4 పేజీలు 7 నయాపైసలు

"ప్రధానిసలహాకై ఇంకా వేచిఉన్నాను"

ఆర్థిక [illegible] ప్రయాణవార్త [illegible]

హైదరాబాదు, [illegible] యీ వాయుతరమే [illegible] తరను [illegible] కొమిటీ [illegible] విషయం [illegible] అందరేవారి [illegible] వెంటనే [illegible] అధ్యక్షత వహించారు.

ఐ.ఎన్.ఏ. వారికి రాజకీయ బాధితుల స్థాయి

[illegible]

హైదరాబాదు, [illegible] 7

[illegible] ఇండియన్ నేషనల్ ఆర్మీలో పనిచేసినవారికి కూడా రాజకీయ [illegible] కూడా విద్యా సౌకర్యాలు కల్పించేందుకు [illegible]

ప్రపంచారోగ్య దినోత్సవ సభకు 7 వ తేదీన [illegible] టాకీజులో సంఘ సంక్షేమశాఖ మంత్రిణి శ్రీమతి మాసూమా బేగం ప్రారంభించారు.

హైదరాబాద్‌లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

నగర సభలో ప్రముఖుల ప్రసంగాలు

హైదరాబాదు, ఏప్రిల్ 7

వర్షమాదాల నివారణ అనేది పాఠశాలలో ఒక బోధనా విషయముగా చేస్తే బాగుంటుందని సాంఘిక సంక్షేమ మంత్రిణి శ్రీమతి మాసూమా బేగం ప్రపంచఆరోగ్యదినం సందర్భంగా ఈవేళ "ప్యాలెస్" సినిమా హాలులో ఏర్పాటుయిన సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ సూచించారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ 18వవార్షిక దినోత్సవ సందర్భంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవాలు జరుగుతున్నాయి.

ఈ సంవత్సరం ఉత్సవాల సందర్భముగా వర్షమాదాలు వాటి నివారణ అనే విషయంపై చర్చలు జరుగుతున్నాయి. గత సంవత్సరం "మలేరియా- దాని నివారణ" అనే విషయంపై చర్చలు జరిగాయి.

అంతకు క్రితం మూడు ప్రాంతాల నుండి బయలుదేరిన ఊరేగింపులలో 26 శకటాలు పాల్గొన్నాయి. యీ మూడు ఊరేగింపులలోను బాటి ర్వార్వార్ నుండి మరొకటి ఉస్మానియా ఆస్పత్రినుండి మూడోది సికిందరాబాదు రైల్వే స్టేషన్ నుండి బయలుదేరినై- వర్షత్వ వివరాలతో ఈ ఊరేగింపులలో పాల్గొన్నాయి.

మేయర్ శ్రీ దుసాజ్ ఆబిడ్స్‌వద్ద వందన స్వీకారం జేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ దుసాజ్ వాహనాలు నడిపేవారు లైసెన్సు లిచ్చేవారు ఎంతో జాగ్రత్త వహించాలని, అప్పుడప్పుడు ఈ వాహనాలను పరీక్షచేస్తుండాలని సూచించారు. సైకిళ్ళు తొక్కేవారు కూడా లైసెన్సు పొందాలని వీరందరికి ట్రాఫిక్ నిబంధనావళి పై పరీక్షపెట్టి అందులో ఉత్తర్వులేని వారికి సైకిలు తొక్కడానికి అనుమతి నివ్వాలని కూడా శ్రీ దుసాజ్ సూచించారు.

పోలీస్ కమిషనర్ శ్రీ సాహూర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు తగ్గాయని, పోలీసులు తగిన చర్యలు తీసుకోవడమే ఇందుకు కారణమన్నారు. ట్రాఫిక్ నిబంధనావళి సక్రమంగా పాటిస్తే ప్రమాదాలలో అత్యధిక భాగం తగ్గిపోగలవని ఆయన సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకై నగరంలోని కాస్లలాంటి వాహనాలన్నిటికి ఒకే వేగాన్ని నిర్ణయించే విషయమై పోలీసులు పరిశీలిస్తున్నారని శ్రీ సాహూర్ వెల్లడించారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో వాహనాలు

ఆంధ్ర ప్రదేశ్‌లో 2 లక్షలకు పైగా సైకిళ్ళు, 23 వేల కార్లు, 5 వేల ట్రక్కులు, 270 టాక్సీలు, 57 ఆటో రిక్షాలు, 10 వేల సైకిలురిక్షాలు, 10 వందల ఎడ్లబళ్ళు వున్నాయి ప్రతి సంవత్సరం ఒక లక్ష సైకిళ్ళు పెరిగిపోతున్నాయి. ఈ ట్రాఫిక్ (ట్రాఫిక్) సమస్యను చేపట్టడంలో వివిధ స్థాయిలలో అధికారులు ప్రజలు పరస్పరం సహకరించుకోవడం ఎంతో అవసరం అని పోలీస్ కమిషనర్ ఉద్ఘాటించారు.

ప్రాగాటూల్స్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ శ్రీ బి.వెంకట్రామన్ మాట్లాడుతూ రక్షణ నిబంధనావళిని సక్రమంగా పాటిస్తే ఫ్యాక్టరీలలో జరిగే ప్రమాదాలను నివారించవచ్చునన్నారు.

శ్రీమతి మాసూమా బేగం బహుమతులను పంపిణీచేశారు. సభికులకు ఆరోగ్యశాఖ డైరెక్టర్ శ్రీ సి ఆల్. వాయుడు స్వాగతంచెప్పారు.

డాక్టర్ తిమ్మరాజు పండిత సమర్పణతో సభ ముగిసింది

పశ్చిమ టిబెట్‌లో 200 మంది మృతి

ఈమధ్య జరిగిన ఘర్షణలో

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

పశ్చిమ టిబెట్‌లోని మానస సరోవర్ సమీప ప్రాంతాలలో ఈమధ్య జరిగిన ఘర్షణలలో రెండు వందల మంది ఛాంపాలు పలువురు చైనా సైనికులు మరణించారనీ నేను సరిహద్దుకి విశ్వసనీయమైన వార్తలు అందాయి.

ఈ ప్రాంతం చైనా పరిపాలనకు టిబెట్‌యన్‌ల ప్రతిఘటన తీవ్రంగా ఉన్నది. పశ్చిమ టిబెట్‌లో ఆహార కొరత గూడా తీవ్రంగా ఉన్నది. చైనీస్ సైనికులు గూడా ఈ కొరతకు గురవుతునే ఉన్నారు. ఇక సాధారణ ప్రజలలో తిండిలేక చాలా మంది చనిపోయారు.

రాయ్‌చౌధరీలాల్ టాండన్ మృతి

హైదరాబాదు, ఏప్రిల్ 7

శ్రీ రాయ్‌చౌధరీలాల్ టాండన్ 97వ యేట భారంగాబాదులో నిన్న మృతి చెందినట్లు యిక్కడకు అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

ఆయన జాతీయ నాయకత్వానికి సాగిన ప్రతోద్యమాలలోపాల్గొనటమే కాక హైదరాబాదు రాష్ట్రసహకారోద్యమంలో కూడ పనిచేశారు. దానికి నిజాం ప్రభుత్వం శ్రీ టాండన్ స్వర్ణపతకం బహుకరించింది.

మాజీ యం. పి. వర్కింగ్ జర్నలిస్టుల సంఘ మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ సతీశ్‌చంద్రకు ఈయన కాగా వారు గూడా.

ఢిల్లీకి ప్రధాని నెహ్రూ తిరిగిరాక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

గురువారం పార్టీలు నిన్న సాయంత్రం ప్రధాని నెహ్రూ న్యూఢిల్లీకి తిరిగి వచ్చారు.

షాంబేతో యుద్ధానికి బలూబా నాయకుని పిలుపు

భద్రతాసంఘ తీర్మానాన్ని అమలు పరచాల్సిందిగా సమితికి అభ్యర్థన

లియోపాల్డ్‌విల్‌లోనే భారత సేనల కేంద్రీకరణకు ఉత్తర్వు

లియోపాల్డ్ విల్, ఏప్రిల్ 7

కాంగో ప్రస్తుత నాయకుల మధ్య అభిప్రాయ భేదాలు ప్రబలాయనీ కాంగో అధ్యక్షుడు కాసవుబూపై సైనిక తిరుగుబాటు జరుగు అవకాశాలున్నాయనీ వదంతులు ప్రబలాయి. నిన్న కాసవుబూ థిస్‌విల్‌కు ప్రయాణమై వెళ్లాడనీ అందుకు కారణం తెలియదనీ, జనరల్ మొబుటు కూడా ఎక్కడికో తన సైన్యాలను నడిపిస్తున్నాడనీ తెలుస్తున్నది.

ఇది ఇలాఉండగా ఉత్తర కటాంగాలోని బలూబా తెగల నాయకుడు జాసన్ సెంబ్వే తమవారి సైకటాంగా అధ్యక్షుడు మోయిసాంబే యుద్ధం ప్రకటించి నందువల్ల ఏర్పడిన అంతర్యుద్ధ పరిస్థితిని నిరోధించేందుకు సేనల్ని పంపాల్సిందిగా ఐక్యరాజ్య సమితిని కోరాడు. ఉత్తర కటాంగాలోని బలూబా రాష్ట్రానికి అధ్యక్షుడుగా ప్రకటించుకున్న సెంబ్వే తన రాజధాని మనోనో కటాంగాలో సేనల ఆధీనమైన పిమ్మట షాంబేతో పోరాటానికి సిద్ధం కావలసిందిగా తన ప్రజలను కోరాడు. భద్రతా సంఘ తీర్మానాన్ని అమలుజరిపి ఆంతర్యుద్ధ నివారణకు బలప్రయోగమయినా చేయవలసిందని సెంబ్వే సమితిని నేడుఅభ్యర్థించాడు. మనోనో నగరం సాధ్యీనం కాకుండా సేనలకు టాంకులు, విరగకుండ, విమానాలు ఉపయోగించి కటాంగా సేనలు వందకొలది బలూబా తెగ వర్గీయులు మానమారినట్లు సెంబ్వే నేడు విలేకరులతో తెలిపాడు. ఉత్తర కటాంగానుండి బలూబాలను బహిష్కరించడానికే షాంబే పూనుకుంటున్నట్లనడానికి సాధ్యం కాదు.

కాంగోకు పంపబడిన భారత సైనికులు యింకనరకూ కామిన్ స్థావరానికి పంపబడుతున్నందుకు భారత ప్రభుత్వం తీవ్రఆక్షేపణ తెలిపింది. తత్ఫలితంగా సమితి ఉన్నత కార్యదర్శి హామర్ షెల్డ్ కొత్తగా ఉత్తర్వులు పంపి భారత సేనల్ని లియోపాల్డ్‌విల్లో కేంద్రీకరించి ఉంచాల్సిందిగా కోరాడు. ఆ ఉత్తర్వు ప్రకారం కామిన్ స్థావరానికి చేరుకున్న భారత సేనలుకూడా లియోపాల్డ్‌విల్ చేరవలసివుంటుంది.

కాంగో కాన్ఫెడరేషను అభిప్రాయానికి జనరల్ ముబుటు వ్యతిరేకం ఉన్నాడనీ కాంగో రాష్ట్రం పర్యాటక చేయడానికి కాసవుబూ పూనుకోవడం ఆతనికి ఇష్టంలేదనీ కూడా తెలుస్తున్నది.

బలూబా తెగలమీద దాడి జరిపే వారితో పోరాడేందుకు కాంగో సైన్యంగా బలూబా వారి సందర్శనీ విడుదల చేయాల్సిన సెంబ్వేవాదంతో మొబుటు ఏకాభిప్రాయం కలిగి ఉన్నాడట.

రెండు నౌకా సంస్థల ఏకీకరణ

లోకసభలో నిర్ణయం ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

ప్రభుత్వ యాజమాన్యం క్రింద కలకత్తాలో నిర్మించిన కార్పొరేషను మరియు లక్షద్వీప్ కార్పొరేషన్‌ను రేపు సంకీర్ణంచేసి నిర్ణయాన్ని నిన్న లోకసభలో నౌకా వ్యవహారాల మంత్రి శ్రీ రాజ్ బహాదుర్ ప్రకటించారు.

విశ్వకవి తాగూరుపై చలనచిత్రం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

ఈవేళ లోకసభలో శ్రీ కర్తార్ సింగ్, రఘువీరసింగ్, డి. సి. శర్మ అడిగిన ప్రశ్నకు లిఖితంగా సమాధానం ఇస్తూ, రేడియో, సమాచార మంత్రి జాకీర్ హుసేన్ విశ్వకవి రవీంద్రనాథ్ తాగూరుపై చలనచిత్రం తీసేపథకం ఏదీ లేదనీ, ఆ చిత్రం మే 2 వ తేదీన విడుదల కాగలదనీ అభిప్రాయపడ్డారని వెల్లడి చేశారు.

చిలకలగూడలో ఒకవ్యక్తిపాక పర్యవేక్షణ పోలీసు సిబ్బంది జూర్నల్‌పై గత రాత్రి దాడి జరిపి 12 మంది జూదరులను అరెస్టు చేసింది. అరెస్టు అయిన వారందరికి జూదాల చట్టం క్రింద కేసు రిజిస్టరు చేసిన తర్వాత బెయిలు మీదవదిలారు.

అస్సాం కొండప్రాంతాల నాయకుల ప్రత్యేక రాష్ట్రాంచ

తమకు మరోమారు కలిసే అవకాశం ఇవ్వాలని ప్రధాని నెహ్రూకు అభ్యర్థన

షిల్లాంగ్, ఏప్రిల్ 7

అస్సాం కొండ ప్రాంతాల నాయకుల అఖిలపక్ష సమావేశం ఇక్కడ జరిగింది. సందర్శనలో కొండ ప్రాంతాల నాయకులు తమ ప్రతిపాదన రాష్ట్ర వాంఛను మరోమారు ప్రధాని నెహ్రూ వద్ద ప్రతిపాదన తమకు ఏమాత్రం సమ్మతం లేదని రాష్ట్రంలో మరో రాష్ట్రం ఏర్పడడం జాగురూకతకాదు. కొండ ప్రాంతాలకై ప్రత్యేక రాష్ట్రం కావాలని కోరారు.

ప్రధాని నెహ్రూ తమకు ఎందుకు సరళంలో తెలుపుటకై తమను వారిని కలిసే అవకాశం మరోమారు కల్గించవలసిని అభ్యర్థించారు

మాజీ సంస్థానాధీపతులు బాకీఉన్న పన్ను 15 న్నర లక్షలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

ఈయేడాది ప్రారంభంలో విధించబడిన ఖర్చు పన్నును యింకా 82 నుండి మాజీ సంస్థానాధీపతులు చెల్లించలేదనీ ఆ బాకీ పన్ను విలువ 15.25 లక్షలుంటుందనీ నేడులోకసభ ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించబడింది.

మోతీలాల్ నెహ్రూ శత జయంత్యుత్సవాలు

ఉపముఖ్య మంత్రి విజ్ఞప్తి

హైదరాబాదు, ఏప్రిల్ 7

భారతదేశములోని వివిధ ప్రాంతాలందు మోతీలాల్ శత జయంత్యుత్సవాలు నిన్న ప్రారంభమైనవి. ఈ ఉత్సవాలు వెల రోజుల పాటు జరుగుతవి. ఇవి వచ్చేనెల 6 వ తేదీతో ముగుస్తాయి.

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మోతీలాల్ నెహ్రూ శతాబ్ద్యుత్సవముల సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ కొండా వెంకటరంగారెడ్డి యీ సందర్భములో ప్రజలకు తెలిపిన ఒక విజ్ఞప్తిలో ఉత్సవాల నిమిత్తము ఏర్పాటు చేసిన నిధికి విరాళాలివ్వ వలసిందని కోరుతూ జాతీయ నాయకుడు శ్రీ మోతీలాల్ నెహ్రూ సేవా నిరతిని పేర్కొంటూ ఆయనకు తోడ్పాటర్పించారు. రాష్ట్రంలో ముఖ్యంగా పౌరులు ఉత్సవములు జయప్రదము చేయడానికి పూనుకోవాలని సలహా యిచ్చారు. ఏప్రిల్ 25 వ తేదీ నాటికి నిధికి విరాళాలు సేకరించే కార్యక్రమం పూర్తిచేయాలని శ్రీ కొండా వెంకటరంగారెడ్డి ప్రజలకు గుర్తు చేశారు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రాంతీయ సంఘం

ఈ నెల 4, 5 తేదీలలో జరిగిన సమావేశ వివరాలు

హైదరాబాదు, ఏప్రిల్ 7

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం ఏప్రిల్ 4, 5 తేదీలలో శ్రీ కె. అచ్యుతరెడ్డి అధ్యక్షతన సమావేశమై కొన్ని సభ తమ పరిశీలనార్థం పంపిన ఈ క్రింది బిల్లులను వివిధ ఉపసంఘాలకు నివేదించి ఆరు వారాలలోగా నివేదిక నందజేయవలసినదిగా ఆదేశించింది. బిల్లులు: ఆంధ్ర సహకార భూమి తనఖా బ్యాంకుల (సవరణ) బిల్లు, 1959; ఆంధ్రప్రదేశ్ పంచాయత్ సమితి, జిల్లా పరిషత్తు (సవరణ) చట్టం, 1960; ఆంధ్ర మురికి పేటల అభివృద్ధి (భూమి సేకరణ) ఆంధ్ర ప్రదేశ్ విస్తరణ, సవరణచట్టం 1960.

కొనసభ పంపిన హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్లు, హైదరాబాదు మున్సిపాలిటీలు (ఆంధ్రప్రదేశ్ సవరణ) చట్టాన్ని ప్రాంతీయ సంఘం పరిశీలించి ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఈ సంఘం ఈ క్రింది నివేదికలను పరిశీలించి ఏకగ్రీవంగా ఆమోదించింది. "సాంకేతిక విద్యలో స్త్రీలకు ప్రత్యేక పథకం" అనే విద్యా విషయంపై ఉపసంఘం సమర్పించిన 8 వ నివేదిక; "విద్యా సంస్థలలోకి ప్రవేశ నిబంధనావళి" అనే విద్యా విషయంపై ఉపసంఘం సమర్పించిన 7 వ నివేదిక; "ఇంజినీరింగ్ పై మూడవ ప్రణాళిక స్వరూపం" అనే విషయముపై ఉపసంఘం సమర్పించిన 5 వ నివేదిక; "విద్యుచ్ఛక్తిపై మూడవ ప్రణాళిక స్వరూపం" అనే విషయముపై ఉపసంఘం సమర్పించిన 8 వ నివేదిక.

ప్రభుత్వము విడుదల చేసిన "శ్వేత పత్రముపై ఒక ఉపసంఘం తయారు చేసిన నివేదికను, సమర్పణను ఈ సంఘం మరో మూడు నెలలు వాయిదా వేసింది. ఈ ఉపసంఘాలను తమ నివేదికలను ప్రాంతీయ సంఘం మళ్ళీ సమావేశమయ్యే నాటికి- అనగా మే 15 వ తేదీన సమర్పించ వలసినదిగా ఆదేశించింది.

ఈ ఆర్థిక సంవత్సరానికి ఈ క్రింది ఉపసంఘాలను పునర్నిర్మించారు: స్థానిక పరిపాలన, ప్రజారోగ్యముపై ఉపసంఘం, విద్యపై ఉపసంఘం, అభివృద్ధిపై ఉపసంఘం.

అనంతరం ప్రాంతీయ సంఘ సమావేశం వాయిదా వేయబడింది.

క్యూలో నిలబడని బస్సు ప్రయాణీకుల ప్రాసిక్యూషన్

జంటనగరాల్లో నిబంధనలఅమలు

హైదరాబాద్, ఏప్రిల్ 7

జంటనగరాల్లో బస్సు ప్రయాణీకుల సౌకర్యంకొరకు, బస్సుస్టాండుల్లో దొంగతనాలు మున్నగునవి నిరోధించేందుకు నగర పోలీసు కమిషనర్ శ్రీ సాహూర్ నగర బస్సు ప్రయాణీకుల నిబంధనలను అమలు పరచ నిర్ణయించారు. ఈ నిబంధనలు గెజెటులో ప్రచురింపబడినప్పటి నుండి అమల్లోకి వస్తాయి.

బస్సు ప్రయాణీకులు క్యూలో నిలబడిఉండి బస్సుల నుండి దిగేవారు పూర్తిగా దిగిన తరువాత నే క్యూ ప్రకారం ఎక్కాలన్నది యీనిబంధనల సారాంశం. దీన్ని ఉల్లంఘించినవారు నగర పోలీసు చట్టం 78 సెక్షన్ ప్రకారం ప్రాసిక్యూట్ చేయబడుతారు.

లుముంబా నగర్‌లో కమ్యూనిస్టుపార్టీ సభలు ప్రారంభం

విజయవాడ, ఏప్రిల్ 7

అఖిల భారత కమ్యూనిస్టు పార్టీ 8 వ మహాసభలు యీఉదయం లుముంబా నగర్‌లో 78 సంవత్సరాల వృద్ధ ముజఫర్ అహ్మదు (బెంగాల్) ఎర్రజండా ఎగురవేయడంతో ప్రారంభమైనాయి.

అన్ని రాష్ట్రాల నుండి యీ సభలకు 450 పైబడి ప్రతినిధులు హాజరవుతున్నారు. అన్ని రాష్ట్రాలకన్న ఎక్కువమంది ప్రతినిధులు- 95 మంది కేరళనుండి వచ్చారు. ఆంధ్ర ప్రదేశ్ నుండి హాజరవుతున్న ప్రతినిధుల సంఖ్య 77.

యావత్తు ప్రపంచాన్ని వలస రాజ్య వాదుల కర్కశత్వం కారిళ్ళ నుండి విముక్తి పరిచేవరకు కమ్యూనిస్టులు ఎర్రజండాను ఉవ్వెత్తున ఎగురవేస్తూ ఉండాల్సిందేనని ముజఫర్ అహ్మద్ పతాకోత్సవంలో పేర్కొన్నారు.

పిమ్మట దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో అమరులయిన వారి సంస్మరణార్థం ఏర్పాటైన 150 అడుగుల ఎత్తుగల మృతవీరుల స్మృతి స్తంభం వద్ద అందరూ పుష్పమాలలుంచారు. భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ ఘోష్ లుముంబా జీవప్రమాణ విగ్రహాన్ని యీ సందర్భంలోనే ఆవిష్కరించారు. భారతీయులు మద్దతుగా ఉన్నారని ఆయన ఆశ్చర్యపడ్డ సుదేశిస్తూ అన్నారు.

ఈ సభలకు 8 దేశాలనుండి రావాల్సిన ప్రతినిధులుకూడా వచ్చారు.

హైకోర్టు ఉత్తర్వుల ఉల్లంఘన

కమీషనరుకు, సెక్షన్ ఆఫీసరుకు నోటీసు పంపాలని డివిజన్ బెంచి ఉత్తర్వు

హైదరాబాదు, ఏప్రిల్ 7

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచ్ కోర్టుధిక్కార నేరం క్రింద హైదరాబాదు మున్సిపల్ కమీషనర్, సుల్తాన్‌బజార్ మున్సిపల్ కార్పొరేషన్ సెక్షన్ ఆఫీసరులకు నోటీసు జారీచేయడానికి ఉత్తర్వు లిచ్చింది. డివిజనల్ బెంచ్‌లో ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి చంద్రారెడ్డి, న్యా. శ్రీ పి. సత్యనారాయణరాజు సభ్యులు.

కేసు వివరాలు ఇవి:-

సుప్రీంకోర్టు న్యాయవాది శ్రీ టి.వి. శర్మ సుల్తాన్‌బజారుకు సమీపంలోని మహమ్మద్‌గంజ్‌కు చెందిన ఒక ప్రైవేటు పాఠశాలకు రాజాయింద్రమల్ వద్ద యింటిని ఖరీదుకు చేశారు. మున్సిపల్ కార్పొరేషన్, భవనం యింటిముందు వున్న కాళీ స్థలంలో మేడ నిర్మించుటకు రాజా యింద్రమల్‌కు అనుమతి యిచ్చింది. శ్రీశర్మ భాగీజాగా వగైరాల చట్టూ ప్రహరీగోడ కట్టుకోడానికి అనుమతి కై 1959 లో కార్పొరేషన్‌కు దరఖాస్తు పెట్టారు.

1959 ఆగస్టులో కార్పొరేషన్, కాంపౌండు గోడ కట్టుకోడానికి అనుమతి యిస్తూ శ్రీ శర్మ వద్ద లైసెన్సు రుసుం వసూలు చేసింది. 1960 జూనులో చెరువు తాను పొందిన లైసెన్సు పొడిగించు కోరుతూ ఆయన పెట్టిన దరఖాస్తును మున్సిపల్ కార్పొరేషన్ (80 రోజులు) 2 నెలలపాటు నిలిపి వుంచింది.

శ్రీ శర్మ ప్రహరీగోడ కట్టిస్తుండగా గత నవంబరు 24 వ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది వచ్చి పోలీసులను వెంటపెట్టుకు వచ్చి గోడ పడగొట్టారు. ఆ సమయంలో శ్రీ శర్మ ఊరిలో లేడు.

శ్రీ శర్మ ఊరినుండి తిరిగి వచ్చిన తర్వాత 1961 లో మున్సిపల్ కార్పొరేషన్ తీసుకోతలచిన చర్యను నిలుపుదల చేయవలసిందని కోరుతూ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖల్ చేశారు. హైకోర్టు యీ విషయంలో కోర్కెం కల్పించుకొని వారి ప్రతివాదుల వాదాలను విని యింజక్షన్ ఉత్తర్వులు జారీచేసింది

[illegible] స్వరూపం" అనే విషయంపైన ఉపసంఘం సమర్పించిన 8 వ నివేదిక

[illegible]

3 వ ప్రణాళికలో 50 కోట్ల ఖర్చుతో కొత్త రైలు లైన్లు

ప్లానింగ్ కమిషన్‌కు సిఫార్సు చేయబడినట్లు

ఉపమంత్రి శ్రీ రామస్వామి వెల్లడి

మద్రాసు, ఏప్రిల్ 7

మూడో ప్రణాళికలో మొత్తం 50 కోట్ల ఖర్చుతో 700 మైళ్ల మేరకు దేశంలో 18 కొత్త రైల్వేలైన్లు నిర్మించాలని రైల్వేశాఖ ప్లానింగ్ కమిషన్‌కు సిఫార్సు చేసిందని రైల్వేల ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి నేడిక్కడ విలేకరులతో ప్రసంగిస్తూ తెలిపారు.

దక్షిణాదిన సేలంబెంగుళూరు లైనుకు వైపే లిలిగ్నయిట్ ప్రాజెక్టు దృష్ట్యా ప్రాధాన్యం యివ్వబడగలదనీ అలాగే పాసన్-మెంగుళూరు లైను, యాత్రిక ప్రాధాన్యం దృష్ట్యా రేడిగుంట తిరుపతి బ్రాంచ్ గేజ్ లైను ప్రాధాన్య క్రమంలో ఉన్నాయనీ మనమదురై - వృద్ధాచలం, తిరునల్వేలి- కన్యాకుమారి అగ్రం లైన్లు కూడా దక్షిణాదికి సిఫార్సు చేయబడ్డాయనీ శ్రీ రామస్వామి తెలిపారు.

ప్లానింగ్ కమిషన్ 25 కోట్ల ఖర్చు మేరకు కొత్త లైన్లను సిఫార్సు చేయుమని కోరగా ఆ ఖర్చుమీద పరిమితి పేర్కొనండలేదు కాబట్టి 50 కోట్ల ఖర్చు మేరకు లైన్లు సిఫార్సు చేయబడ్డాయనీ ప్రాధాన్య క్రమం ప్రకారం డబ్బు వెసులుబాటును బట్టి యిని చేపట్టబడుతాయనీ ఆయన అన్నారు.

మద్రాసు-కలకత్తాలమధ్య పాధ్యమైనంత త్వరలో జనతా రైలు నడపాలని రైల్వేశాఖ తలపోస్తున్నదని మెయిలు, ఎక్స్‌ప్రెస్ రైళ్ళు నడుస్తున్న మెయిన్ లైన్లమీద జనతా రైళ్ళునడపాలని రైల్వేశాఖ భావిస్తున్నదనీ శ్రీ రామస్వామి వివరించారు.

వృత్తి విద్యా డిప్లొమా పరిగణన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

కేంద్ర ప్రభుత్వ కార్మిక మంత్రిత్వశాఖ వృత్తి పనివారి శిక్షణ పథకం క్రింద సివిల్, మెకానికల్, డ్రాఫ్ట్సుమన్ వృత్తులలో యిచ్చే డిప్లొమాలకు భారత ప్రభుత్వం తాత్కాలిక పరిగణన యివ్వడానికి నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం క్రింద పనిచేస్తున్నవేటు ఉద్యోగాలకు, సర్వీసులకు అభ్యర్థుల నియామకం సందర్భంలో యీ పరిగణన యివ్వబడింది.

పునరావాస, ఉద్యోగకల్పన వ్యవహారాల డైరెక్టరు జనరల్ కార్యాలయానికి అనుబంధంగావున్న వివిధ శిక్షణ కేంద్రాలలోనూ, సంస్థలలోనూ శిక్షణ పొందినవారికి డ్రాఫ్ట్సుమన్ సివిల్ డ్రాఫ్ట్సుమన్ మెకానికల్ డిప్లొమాలను కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ యిస్తున్నది. అతర్వాత వృత్తి విద్యా శిక్షణకు కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ ఒక జాతీయ మండలిని నెలకొల్పారు. పై వాటన్నింటిని ఇప్పుడు ఆ మండలి నిర్వహిస్తున్నది.

ఈ మార్పుల దృష్ట్యా, పునరావాస, ఉద్యోగకల్పన డైరెక్టరు జనరల్ కార్యాలయం డిప్లొమాలకు పూర్వం ఇవ్వబడిన పరిగణన ఇప్పుడు యీమండలి యిచ్చే డిప్లొమాలకు విస్తరింపజేయడానికి కేంద్ర ప్రభుత్వము నిర్ణయించింది.

తూర్పు జర్మనీ కమ్యూనిస్టు ప్రతినిధివర్గం

బర్లిన్, ఏప్రిల్ 7

కమ్యూనిస్టుపార్టీ మహాసభలకు తూర్పుజర్మనీనుండి రానున్న ప్రతినిధి వర్గానికి భారతప్రభుత్వము విసాల ఇవ్వ నిరాకరించినదని తెలుస్తున్నది.

జోషి హత్య కేసు సందర్భముగా పరారీలో ఉన్న కాజీం అను వ్యక్తిని పోలీసులు గుల్బర్గాలో అరెస్టు చేశారు.

హంతకుల ముఠా నాయకుడు లాహిరీ అని ఇంకా పరారీలోనే ఉన్నాడు.

ఈ ఉత్తర్వులు వచ్చిన తర్వాత ఫిబ్రవరి 10 వ సెక్షన్ ఆఫీసరు నిబంధనలో కలసి గోడ విషయంలో తప్పుగా కల్పించుకోవటం జరిగింది. ఫిబ్రవరి 21 న మున్సిపల్ కమీషనర్ శ్రీ శర్మకు అందచేసిన నోటీసులో శ్రీ శర్మగోడ రాళ్ళ పరి వెంటనే తొలగించివేయని పక్షంలో ఆవరణలో కడుతున్న గోడను బలవంతాన తీసివేయవలసి వస్తుందని హెచ్చరించినట్లు చెప్పబడింది.

రెండు నెలల పాటు శ్రీ శర్మ చేసిన వాదనలో గ్రామ పంచాయతీ ఆఫీసు నిబంధనలో రోడ్డు సైడ్ లైటు డైరెక్షన్ లోను అని అర్థ ప్రమాణాలు చేసుకుని ప్రకారం పాటించి చేయటం న్యాయాన్ని న్యాయం అర్థించకుండా చేయడానికి ప్రయత్నాన్నా గుర్తించి కమీషనర్ సమర్పించిన కౌంటర్ అఫిడవిట్‌లో హైకోర్టు యిచ్చిన ఉత్తర్వులకు భంగం వాటిల్లిందన్నారు.

నేటి రాత్రి 10-00 గంటలకు

మీ అభిమాన నటీనటులతో ప్రపంచంలోనే గొప్ప నాటక ప్రదర్శనం.

లేడీ హైదరీక్లబ్, బషీర్ బాగ్-హైదరాబాద్.

శ్రీ సత్యనారాయణ నాట్యమండలి, హైదరాబాద్ వారిచే

సతీ సక్కుబాయి

[illegible]

సక్కుబాయి- శ్రీమతి [illegible] శ్రీ [illegible] చదలవాడ కుటుంబరావు, ఎం. వి. లక్ష్మణస్వామి, రమణాదేవి [illegible]

టికెట్లు: [illegible], 5-[illegible], 3-[illegible], 2-[illegible]

ఈ క్రింద [illegible] టికెట్లు దొరుకును.

బృందావన్ హోటల్, [illegible], హైదరాబాద్ ఫోన్ 5204.

రాయల్ హోటల్, [illegible]

భోజన హోటల్, [illegible] సికింద్రాబాద్ ఫోన్: 6728.

నెహ్రూనగర్‌లో అనారోగ్య పరిస్థితులు

అరికట్టాలని ముఖ్యమంత్రి, తదితరులకు నివేదిక

హైద్రాబాదు, ఏప్రిల్ 7

నెహ్రూనగర్ (కాచిగూడ) సి. ఐ. బి. కాలనీ వాస్తవ్యులు తమ జీవితాలను అనారోగ్య పరిసరాల్లో గడుపుచున్నారని కనుక అట్టి అనారోగ్య కారణాల నంతమొందించాలని అభ్యర్థిస్తూ శ్రీ జి. వెంకటస్వామి ఎమ్. ఎల్. ఏ, శ్రీ టి. అంజయ్య ఎమ్. ఎల్. ఏ; శ్రీ ఎమ్. ఎమ్. హాషిమ్ తదితరులతో కూడిన రాయబారవర్గమొకటి ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, మేయర్ శ్రీ దుసాజ్, మున్సిపల్ కమిష్నర్, గృహనిర్మాణ బోర్డు అధ్యక్షులను కలిసి నివేదికలు సమర్పించింది.

ఈ కాలనీ హుసేన్‌సాగర్ చెరువు కాలువ ఒడ్డునఉంది ముసీరాబాద్ పారిశ్రామిక ప్రాంతము ఫ్యాక్టరీల నుండి దుర్గంధముతో కూడిన వేదారాలు యీ కాలువ ద్వారా ప్రవహిస్తూంటాయి కనుక కాలనీవారికి చాలా యిబ్బంది కలుగుతుంది. అనారోగ్య హేతువైన యీ దుర్గంధము రాకుండా చర్యతీసుకోవాలని యింతకు ముందు ఎన్నో పర్యాయాలు అభ్యర్థించినప్పటికీ ఫలితం శూన్యమే అయినదట.

ఇండియా-పాకిస్తాన్ సైనికులమధ్య కాల్పులు

కాశువా సరిహద్దులో

జమ్మూ, ఏప్రిల్ 7

కాశువా సరిహద్దులో మొన్న సాయంత్రం ఇండియా – పాకిస్తాన్ సైనికుల మధ్య వరస్పరం కాల్పులు జరిగాయి. కొందరు పాకిస్తానీ సైనికులు భారత సరిహద్దులో ప్రవేశించి డ్యూటీపైగల భారత సైనికులపై కాల్పులు జరిపారు. భారతీయ సైనికులు ఆత్మ రక్షణార్థం తిరిగికాల్పుల జరుపవలసి వచ్చింది. ఏవైపూ ఎవరూ గాయపడటంగాని, మరణించడంగాని జరుగలేదు.

ప్రజారోగ్యశాఖ కార్యకలాపాలు

హైదరాబాదు, ఏప్రిల్ 7

కొత్తఢిల్లీలో గత ఫిబ్రవరి 7నుంచి 26 వరకు జరిగిన ప్రపంచ ఆరోగ్య సంస్థ 14 వ సమావేశం సందర్భములో ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్యశాఖ ఒక ప్రదర్శనశాలను ఏర్పాటుచేసింది ప్రజారోగ్య రంగంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని వివరించే చిత్రాలు మొదలైనవి దీనిలో ప్రదర్శించబడినాయి.

కుటుంబ నియంత్రణ : రాష్ట్రము మొత్తంలో 1961 ఫిబ్రవరి వెలాఖరు వరకు 177 పట్టణ కుటుంబనియంత్రణ కేంద్రాలు, 54 గ్రామీణ కుటుంబ నియంత్రణ కేంద్రాలు పనిచేస్తున్నాయి.

పౌష్టికాహారం: విశాఖపట్నంజిల్లా బోరాట్ల బ్లాకులోని 4 నిర్ణీత గ్రామాలలో యీ నెలలో ఆహార సంబంధమైన పరిశీలనలు జరిగాయి. వరంగల్లులోని ప్రాంతీయ పౌష్టికాహార ఆరోగ్యాధికారి, ఇప్పటివరకు నిర్ణీత గ్రామాలు పదింటిలో ఆహార సంబంధమైన పరిశీలనలు ముగించబడినట్టు తెలియజేశారు.

మయ: ఈ నెలలో 2,07,818 మందికి ప్రారంభ పరీక్ష 1,70,898 మందికి ముగింపు పరీక్ష జరుపబడి, 70,088 మందికి టీకాలు వేయబడినవి.

బి.సి.జి. టీకాలువేసే కార్యక్రమం అయిదు మండలాలలోనూ రెండవ సారి చేపట్టబడి కొనసాగింపబడుతున్నది. హైద్రాబాదు, సికింద్రాబాదు నగరాలలో కొత్తగా జన్మించిన శిశువులకు కూడా టీకాలు వేయడం జరుగుతున్నది.

1960-61 లో భారతీయ వస్త్రాల ఎగుమతి

బొంబాయి, ఏప్రిల్ 7

1960-61 లో నూలు వస్త్రాల ఎగుమతివల్ల భారతదేశముకు రు. 58 కోట్లవిదేశీ మారకద్రవ్యంలభించింది. 1959-60 లో ఈ పద్దుపై లభించిన విదేశీ మారకంతో పోల్చిచూస్తే ఇది రు. 4 కోట్లు తక్కువ.

పారిశ్రామిక వివాదం

హైదరాబాదు, ఏప్రిల్ 7

హైదరాబాదులోని మెస్సర్స్ చంద్రకాంత్ బ్రదర్స్ అనెక్సి పండ్ల కమిషను ఏజెంట్ల సంస్థ యజమానులకూ, వి. కాలరాజ్ అనే ఈ సంస్థ ఉద్యోగికి మధ్య, శ్రీ కాలరాజ్‌ను ఉద్యోగం నుంచి తొలగించిన విషయములో ఏర్పడిన పారిశ్రామిక వివాదాన్ని, పరిష్కారం నిమిత్తమై హైద్రాబాదులోని కార్మిక వివాదాల న్యాయస్థానానికి నివేదించారు. ఈ వ్యవహారంలో హైద్రాబాదు దుకాణాల ఉద్యోగుల సంఘం శ్రీ కాలరాజ్‌కు ప్రాతినిధ్యం వహిస్తుంది.

సర్వ సం॥ చైత్ర బ॥ అష్టమి
రా. 2-42 పూ.పా రా. 6-38
ప.శే.వ. 6-24 వరకు
రా. వ. 2-5 మొ; 8-35 వరకు
(శాలివాహన శకము: 1883-1888)
8-4-1961 శనివారము

"వినుసంపృతి మృత్యువు పట్టనఘా నిస్సంగ వృత్తి యమరగృహము నెట్టన నిట్లగుటం గనికొని తును ముము సంసార రజ్జు దురిత విదూరా."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

8 ఏప్రిల్ 1961

శని వారము

కమ్యూనిస్టుల సమావేశాలు

అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ సమావేశాలు విజయవాడలో ప్రత్యేకముగా నిర్మించిన లెనిన్ నగరములో ప్రారంభమైనవి. ఈ సమావేశాలు కొన్నిరోజులపాటు జరుగగలవని తెలియుచున్నది. సమావేశానికి వివిధరాష్ట్రాల కమ్యూనిస్టు నాయకులు, ప్రతినిధులు వచ్చినారు. భారత కమ్యూనిస్టులకు ఆచార్యపీఠములైన రష్యా, చైనా కమ్యూనిస్టు దేశముల యొక్క ప్రతినిధులు కూడ ఈ సమావేశానికి హాజరగుట గమనించ దగిన విషయము. కొన్ని వార్తల ప్రకారము భారత దేశములోని కొన్ని రాష్ట్రాల యందలి కమ్యూనిస్టు ముఖ్య నాయకులు ఈ సమావేశానికి హాజరగుటలేదని తెలియుచున్నది. ఇందుకు కారణము ప్రస్తుతము కమ్యూనిస్టుపార్టీలో ఏర్పడిన ప్రతిష్టంభన మేనని విశ్వసింపబడుచున్నది. ఈ ప్రతిష్టంభనలో డోలాయమాన మానసులై రష్యా, చైనాల మార్గదర్శకత్వము యొక్క సంఘర్షణలో నలిగిపోయి ఉక్కిరిబిక్కిరియై కింకర్తవ్యతా విమూఢులైన వారు ఇందులో పాల్గొనుట లేదని తెలియుచున్నది.

ఈ కమ్యూనిస్టు పార్టీలో చర్చలు ఏధోరణిలో సాగుచున్నవో తెలియదు. కమ్యూనిస్టు పార్టీ సమావేశములో సర్వదా అనుసరించు పద్ధతిప్రకారము ఈసారి కూడ యీ సమావేశములు బహు రహస్యముగా జరుగుచున్నట్లుతెలియుచున్నది. పత్రికా విలేఖరులకు ప్రవేశము లేకుండా యెల్లప్పుడు జరుగు కమ్యూనిస్టుపార్టీ సమావేశాల వృత్తాంతములను గూర్చి తెలిసికొనుటకు పార్టీపఠాన అధికార పూర్వకముగ జరుగు ప్రకటనలే శరణ్యమగుచుండును. అదే విధముగ ఈసారిగూడ సమావేశాల వివరాలను తెలిసికొనుటకు వారి అధికార ప్రకటన కొరకు నిరీక్షించక తప్పదు. ఇంతకు పూర్వము జరిగిన పార్టీ సమావేశాలలోని చర్చలు కమ్యూనిస్టు పార్టీ వారు ఎంత రహస్యముగ నుంచ దలిచినప్పటికిని కొంత యైనను బహిరంగమైపోయినవి. అందుచేత యీ సారి జరుగుచున్న సమావేశాల చర్చలు బయటికి వెల్లడి కాకుండా గట్టి కట్టుదిట్టాలు జరుగుచున్నట్లు తెలియుచున్నది. కావున ఈ సమావేశాలు ముగిసిన తరువాత పార్టీపఠాన జరిగే అధికార ప్రకటన కొరకు మనము ఎదురు చూడవలసి యుండును. ఈ విధముగ లుముంబా నగరములో రష్యా, చైనాల పరస్పర విరుద్ధ మార్గదర్శకత్వమున రణదివేడాంగేల సంఘర్షణ ఫలితముగ జరుగనున్న నిర్ణయాలు ఎట్లుండునో తెలుసుకొనుటకు భారత ప్రజలు కుతూహలముతో నున్నారని చెప్పకతప్పదు. పార్టీ ప్రయోజనాల కొరకు చిత్తశుద్ధి కలిగిన విశ్వాసము తమకు లేకపోయినప్పటికిప్రజాస్వామ్యమును గూర్చి నేతిబీరకాయ వంటి నినాదాలు లేవదీసి ఆర్భాటాలు కావించు కమ్యూనిస్టులకు ప్రజాస్వామికములో ఆవంత యు నమ్మకములేదు. వారి సమావేశాల నిర్వహణ విధానములు సత్యమును పదే పదే ఋజువు చేయుచున్నవి.

కమ్యూనిస్టులు వెల్లడికావించుటకు యిష్టపడినను యిష్టపడకపోయినను. పార్టీ నియంతృత్వ విధానాలతో తమ అంతరంగిక అభిప్రాయ భేదాలను బయటికి పొక్కకుండా యెన్ని కట్టుదిట్టాలు కావించుకొన్నప్పటికి వారిలో ముఖ్యముగా మూడు పక్షాలు యేర్పడినవని తెలియుచున్నది. ఇందులో మొదటిది చైనా యేమి గావించినప్పటికిని, అది మన దేశానికి యెంత అనర్థకము కలిగించినప్పటికిని, తుదకు మన సరిహద్దుల మీద దురాక్రమణ జరిపినప్పటికిని చైనానే బలపరచవలెనను రణదివే వర్గము. ఈ వర్గానికి పెట్టనికోటగా నిలచిన వారు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారు. రెండవ పక్షము రష్యా అడుగుజాడలలో నడవవలెనని తాపత్రయపడుడాంగే వర్గము. ఈ రెండింటికి మధ్యన నడిమిబాట నొకదానిని అనుసరించి యేదో విధముగా పార్టీ ప్రయోజనాలను సాధించుకొనవలయున్నది అజయఘోష్ వర్గము. ఈ విధముగ కమ్యూనిస్టుపార్టీ రంగస్థలములో ముక్కోణపు సంఘర్షణ గోచరించుచున్నది. వారి ఆంతరంగిక విభేదాలు యేమి యెట్లున్నప్పటికిని మాతృదేశమైన భారత దేశ ప్రయోజనాలు, శ్రేయస్సును గురించిఆలోచించువారుకమ్యూనిస్టుపార్టీలో కనుపించుట లేదు. స్వదేశమును గూర్చి ఆలోచించి స్వదేశ శ్రేయస్సుకు అనుకూలమైన సిద్ధాంతాలను రూపొందించుకొను జ్ఞానోదయము కమ్యూనిస్టులకు సత్వర భవిష్యత్తులో కలుగునని తోచుటలేదు. ఈ పరిస్థితిలో యీ సమావేశాలు యేమి నిర్ణయాలు చేయగలవో చూడవలసి యున్నది.

మెడికల్ అసిస్టెంట్ల శిక్షణ పథకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

మెడికల్ అసిస్టెంట్ల శిక్షణ పథకం ఒకటి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని కేంద్ర ఆరోగ్యమంత్రి డి. పి. కర్మార్కర్ నేడు లోకసభలో వెల్లడి చేశారు.

అయితే ఇట్టి మెడికల్ అసిస్టెంట్లు డాక్టర్లుగా పనిచేయడానికి ఉద్దేశింపబడలేదని వారి సహాయకులుగా మాత్రము ఉంటారని వీరు తెలిపారు.

శ్రీ వి. కె. కృష్ణమీనన్ న్యూఢిల్లీ చేరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ సమితి సభ్యత్వ సమావేశాలకు హాజరై తిరిగి ఈవేళ ఉదయం న్యూఢిల్లీకి వచ్చారు.

విమానాశ్రయములో రక్షణశాఖ ఉపమంత్రులు సర్దార్ సుర్జిత్‌సింగ్ మజీతియా, కొత్త రఘురామయ్యలు, రక్షణశాఖ కార్యదర్శి శ్రీ పుల్లారెడ్డి ఆయనకు స్వాగతము తెల్పారు.

త్వరలోనే ఇండియా - చైనా సంబంధాల యథాస్థితి

రష్యా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి సుస్లోవ్ ఆశాభావం

హైద్రాబాద్, ఏప్రిల్ 7

ఇండియా - చైనాల మధ్య సంబంధాలు త్వరలోనే మామూలు స్థాయికి రాగలవన్న ఆశాభావాన్ని రష్యా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి మైఖేల్ సుస్లోవ్ నిన్న ఇక్కడ వెల్లడించాడు.

విజయవాడలో నేడు ప్రారంభం కానున్న భారత కమ్యూనిస్టుపార్టీ మహాసభలకు హాజరయ్యే నిమిత్తము ఐదుగురు రష్యన్ ప్రతినిధుల వర్గ నాయకుడుగా సుస్లోవ్ నిన్న హైదరాబాదు చేరాడు. ఈ ప్రతినిధివర్గం నిన్న రాత్రి బయలుదేరి విజయవాడ వెళ్ళింది.

ప్రపంచదేశాల్లో కమ్యూనిస్టుపార్టీ వ్యవహారాల్ని గురించి మాట్లాడేందుకు తనకు అనుమతినిస్తే తాను సభలోనే మాట్లాడుతానని సుస్లోవ్ ప్రస్తావించాడు.

భారత కమ్యూనిస్టుపార్టీ నాయకుల్లో అభిప్రాయ భేదాల్ని గురించిన ప్రశ్నకాయన జవాబివ్వ నిరాకరించాడు.

దేవరకొండ ఉపాధ్యాయుల ఇబ్బందులు

బి. డి. ఓ. కు మెమొరాండము సమర్పణ

దేవరకొండ, ఏప్రిల్ 7

రాష్ట్రోపాధ్యాయ సంఘ దేవరకొండ సమితి, బి. డి. ఓ. దేవరకొండ గారికి ఈ క్రింది విషయముల పైతక్షణ చర్య గైకొనుటకుగాను ఒక మెమొరాండమును పంపుకున్నారు.

1) గత సంవత్సరపు (1959-60) కాంటింజెన్సీ డబ్బు ఎన్నియో తడవలు విజ్ఞాపనలు చేసినప్పటికీ,పూర్తిగా చెల్లింపబడలేదు. పోస్టేజి డబ్బు ఏప్రిల్ 1959 నుండి అక్టోబరు 59వరకు అనగా 7 మాసములది అకారణముగా చెల్లింపబడలేదు స్టేషనరీ, ప్రింటింగు ఫారములు వస్తురూపములో సరఫరా చేయబడలేదు. లేక డబ్బురూపములో చెల్లింపబడలేదు. ఈ సంవత్సరపు (1960-61) కాంటింజెన్సీలు ఇంతవరకు చెల్లింపబడలేదు. ఈ విధముగా ఉపాధ్యాయులను ఉద్దేశ పూర్వకముగా బాధించడము జరుగుచున్నది.

2) కొన్నిచాలా కాలము క్రిందట పంపబడిన బిల్లులు అనవసరముగా వాపసు చేయడమో లేక మంజూరు చేయక పెండింగులో వుంచడమో జరుగుచున్నది. ఇది చాలా విచారించదగిన విషయము.

3) సమితులు ఏర్పడక పూర్వపు పేఫీ కేసును బకాయిలు కొన్ని మంజూరుచేసి, ఈడబ్బు సమితివారికి మంజూరు చేయుటకును లేక కోయుటకును ప్రభుత్వ ఉత్తర్వులు లేకున్నప్పటికిని అట్టి ఉపాధ్యాయుల వేతనములోనుండి వారికి ముందుగా తెలియ జేయకుండానే ఒకేతడవ కోసినారు. అట్లు ఒకేతడవ మొత్తము డబ్బును కోయడమునుండి వారికి దొరికిన వేతనము సబ్సిస్టేన్సు కంటె తక్కువ దొరికినది. ఉపాధ్యాయులు దరఖాస్తులు పెట్టుకొన్నను వాటిపై నేటివరకును ఏమి చర్య తీసుకోకపోవడము చాలా విచారించవలసిన విషయము. నిజముగా ఇది చాలా అన్యాయము.

4) ఉపాధ్యాయులలో చీలికలు తీసుక వచ్చుటకు ముఖ్యముగా, బి. డి. ఓ. దేవరకొండగారి కార్యాలయములోని అకౌంటెంట్ ఉపాధ్యాయులలో, ఉపాధ్యాయ సంఘ వ్యతిరేక ప్రచారము చేయుచున్నారు. ఇది ఉపాధ్యాయుల యొక్క గౌరవముపై శీఘ్రముగా ప్రతిబింబించు చున్నది. వారు ఏఉద్దేశముతో ఈవిధము చేయుచున్నారో అర్థమగుటలేదు. ఇట్టిచర్యల నరికట్టుటకు సత్వర చర్యగైకొనుటకుగాను విజ్ఞాపన చేయబడినది.

ఇండియా-గ్రీసుల వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

భారతదేశం, గ్రీసు లోగడ కుదుర్చుకున్న వాణిజ్య ఒడంబడికనూ, దానికి అనుబంధమైన జాబితాలతో నవో, 1961 వ సంవత్సరాంతంవరకు వర్తింపచేయుటకు గడువును పొడిగిస్తూ, వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ కె ఆర్. ఎఫ్ ఖాన్నా సి. న్యూఢిల్లీలోని గ్రీసు దూత్య ప్రతినిధి శ్రీ డి.సి. వెలిస్సారోపూలోస్ పరస్పరము అధికార పత్రాలను అందజేసుకున్నారు.

శిల్పకళా ప్రదర్శనము

ఉంగుటూరులో సర్వోదయ సమ్మేళన సందర్భముగా

ఏలూరు, ఏప్రిల్ 6

ఆలిండియా విశ్వకర్మ ఫెడరేషన్ అనుబంధ సంస్థ ఆంధ్రప్రదేశ్ విశ్వకర్మ ఫెడరేషన్ (రిజిస్టర్డు నెం 25/26) తరఫున-పశ్చిమ గోదావరిజిల్లా ఉంగుటూరువద్ద జరుగనున్న సర్వోదయ సమ్మేళన సందర్భమున ఏర్పరచబోవు ప్రదర్శనములో శిల్పకళా ప్రదర్శనం ఏర్పాటు చేయుచున్నాము.

భారీ గ్రామోద్యోగ మండలివారు మన సంఘ శిల్పకళాకారులు కళాఖండములు ప్రదర్శించుటకు అయిదు స్టాల్స్ యిచ్చినారు. ప్రదర్శనము యీనెల 18వ తేదీన ప్రారంభింపబడును. 21వ తేదీవరకు వుండును.

భారత రిపబ్లిక్ అధ్యక్షులు డా॥ రాజేంద్రప్రసాద్, మనప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ, సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్, భారీ గ్రామోద్యోగ బోర్డు అధ్యక్షులు శ్రీ మెహతా, అఖిలభారత చేతి పరిశ్రమలబోర్డు అధ్యక్షురాలు శ్రీమతి కమలాదేవి చట్టోపాధ్యాయగార్లను, మన శిల్పకళా ప్రదర్శనము వీక్షించి, మన సంఘీయుల అభ్యుదయమునకు దోహదము చేయ కోరియున్నాము.

దేశములోని శిల్పకళాకారులందరూ యీ శిల్పకళా ప్రదర్శనములో పాల్గొని జయప్రద మొనరింపగోరుచున్నాము.

దూరమునుండివచ్చు (150మైళ్ళకు పైన) శిల్పులందరికీ రైల్వే కన్సెషన్ యివ్వబడును. అంటే ఒక పూర్తి రైల్వే ఛార్జీ చెల్లించిన రానూపోనూ ప్రయాణము చేయగలరు నిర్ణీత ఫారములు పూర్తిచేసి కన్సెషన్ ఆర్డరు పొందవలయును. ఫారములు మన సంఘ కార్యాలయములో దొరుకును. ముందుగా దరఖాస్తుచేసి మూడు రూపాయలు కట్టినచో ఫారములు పరిశీలించబడును. ఆ ఫారములు పూర్తిచేసి సర్కారు జిల్లాలవారు విజయవాడ డి.టి.యస్.గారికి రాయలసీమవారు గుంతకల్ డి. టి. యస్. గారికి తెలంగాణమువారు సికింద్రాబాదు డి. టి. యస్. గారికి పంపించి రైల్వే కన్సెషన్ ఆర్డర్లు పొందవలయును. ఆ ఆర్డరు మీ మీ రైల్వేస్టేషనులో చూపించి ఒక పూర్తి రైల్వే ఛార్జీ చెల్లించి రానూ పోనూ ప్రయాణము చేయవచ్చును. సమయముతక్కువగా నున్నది. దూరపుప్రయాణీకులు వెంటనే దరఖాస్తు చేయవలయును.

కళాఖండములు ప్రదర్శించువారికి భోజన, వసతి, సమకూర్చబడును. పంచదాయాలకు అయిదు స్టాల్సు ఏర్పరుస్తున్నాము. మన వృత్తులను డిమాన్‌స్ట్రేట్ చేయుచున్నాము. స్టాల్సులో ప్రదర్శించువారు ఆయా వస్తువులను అమ్మకము చేయరాదు. ప్రదర్శనలోపాల్గొను శిల్పకళాకారులు విధిగా ఖద్దరు ధరించవలయును. 12వ తేదీ నాటికి వారి శిల్పకళా ఖండాలు ఉంగుటూరు సర్వోదయ పురమునకు తీసుకొనివస్తూ, ముందుగా మన సంఘమునకు తెలియచేయవలయును.

తమ వస్తువులను తామే జాగ్రత్తగా దగ్గరవుండి చూచుకొనవలయును. రాకపోకల ఖర్చు తామే భరించవలయును. సంఘమునకు, ప్రదర్శన కమిటీకి ఎట్టి జవాబుదారీ లేదు. ఆ పదిరోజులు, తాముకాని, తమప్రతినిధులు కాని వుండి, తమ వస్తువులను జాగ్రత్తగాచూచుకొనవలయును.

పాల్గొన గోరువారు యీ దిగువ చిరునామాకు వ్రాయగోర్తాము.

సంఘ కార్యాలయం: అజంతా - 6-18-40 ఏలూరు.

తాత్కాలికార్యాలయం: సలహాటి కన్వీనర్. శిల్పకళా ప్రదర్శనము సర్వోదయపురం, వయా ఉంగుటూరు ప. గో. జిల్లా.———...

కృష్ణాజిల్లాలో ప్రజాపార్టీ సమితి

విజయవాడ, ఏప్రిల్ 7

ఆంధ్రప్రజాపార్టీ సంయుక్త కార్యదర్శి కృష్ణాజిల్లా ప్రజాపార్టీ అధ్యక్షులైన డా॥ ప్రకాశచంద్రశతపథి గారు, జిల్లా కార్యదర్శి శ్రీ నండూరి సీతాపతిగారు కృష్ణాజిల్లాలో రాబోయే ఎన్నికలందు ప్రజాపార్టీ అభ్యర్థులను నియమించుటకు శీఘ్ర కృషి చేయుచున్నారు.

డా॥ శతపథి కృష్ణాజిల్లాలో పదిస్థానములకు పోటీ చేయ ప్రజాపార్టీ నిర్ణయించినదని అన్నారు. నిర్దుష్టమైన శీలము ప్రజాహిత చింతన - స్వార్థత్యాగముగల వారిని అభ్యర్థులుగా నియమించగలమని అన్నారు.

ప్రజాపార్టీ నాయకులైన శ్రీ విశ్వనాథంగారి యెడ - ప్రజాపార్టీ యెడ రోజురోజుకీ ప్రజలలో అభిమానము పెచ్చుకున్నదని శ్రీ శతపథి గారన్నారు.

రాష్ట్రంలో ఆముదము పంట

హైద్రాబాదు, ఏప్రిల్ 7

ఆంధ్రప్రదేశ్‌లో 1960 - 61 లో ఆముదం పంట సుమారు 6,55,100 ఎకరాల విస్తీర్ణంలో వేసినట్టు అంచనా నిరుడు ఇదే కాలములో సుమారు 6,58,800 ఎకరాలలో ఈ పంట వేయడం జరిగింది గడచిన అయిదుసంవత్సరాలకు లెక్క కట్టిన సగటు విస్తీర్ణము 7,82,800 ఎకరాలు. అంటేఈఏడాది ఈ పైరు వేసిన విస్తీర్ణం క్రిందటేడు అంచనా విస్తీర్ణంకంటె 8 శాతం, గత అయిదేండ్లకు లెక్క కట్టిన సగటువిస్తీర్ణం కంటె 18 శాతం తక్కువ అన్న మాట.

శ్రీకాకుళం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, చిత్తూరు జిల్లాలలో నిరుడు వేసినంత విస్తీర్ణంలోనే యీయేడు కూడా ఈ పైరు వేశారు. కాగా హైద్రాబాదు, మెదక్, మహబూబ్‌నగరము జిల్లాల్లో అంతకంటే ఎక్కువ విస్తీర్ణంలోనూ మిగతా జిల్లాలలో తక్కువ విస్తీర్ణంలోను వేశారు. గుంటూరు, నెల్లూరు, కర్నూలు,అనంతపురం,హైద్రాబాదు, మెదక్, మహబూబ్‌నగరం, నల్గొండ, వరంగల్, కరీంనగరం, ఆదిలాబాదు జిల్లాలలో ఇది ప్రధానమయిన పంట. రాష్ట్రమొత్తంలో ఈ పైరు వేసిన విస్తీర్ణంలో సుమారు 98 శాతంవిస్తీర్ణం యీ జిల్లాలలోనిదే.

నెల్లూరు, మహబూబ్‌నగరము, కడప జిల్లాలలో పైర్లు ఆలస్యముగా వేశారు. మహబూబునగరం నెల్లూరు జిల్లాలలో ఆలస్యముగా సైతం గణనీయంగా వర్షాలు కురిసినట్టు తెలుస్తున్నది. కర్నూలు, కడప, జిల్లాలలో వర్షాలు తగినంత కురవలేదు అనంతపురం జిల్లాలో అనావృష్టివల్ల పైర్లకు దెబ్బతగిలినట్టు తెలియవచ్చింది. కర్నూలు, మహబూబ్‌నగరం, కడప జిల్లాల్లో కోతలు జరుగుతున్నవి. ఈ ఏడాది ఉత్పత్తి 87,700 టన్నులకు అంచనా కట్టారు నిరుడు ఇదేకాలానికి లెక్క కట్టిన ఉత్పత్తి అంచనా 43,600 టన్నులు. గత ఐదు సంవత్సరాలకు లెక్క కట్టిన సగటు ఉత్పత్తి అంచనా 49,000 టన్నులు. అంటే ఈ సంవత్సరం ఉత్పత్తి అంచనా క్రిందటేడు అంచనాకంటే 14 శాతం. గత అయిదేళ్ళ సగటు అంచనాకంటే 28 శాతం తక్కువ

సజ్జ పంట

ఆంధ్రప్రదేశ్‌లో 18,78,100 ఎకరాల విస్తీర్ణంలో సజ్జ పంట వేసినట్టు రెడవడి, నివేదికలో అయిన అంచనా నివేదికను బట్టి తెలుస్తున్నది. క్రిందటేడు 15,68,800 ఎకరాలవిస్తీర్ణంలో ఈ పైరు వేయడం జరిగింది అంటే ఇప్పటివిస్తీర్ణము నిరుటికంటె 18శాతం తగ్గిపోయిందన్న మాట. గడచిన ఐదు సంవత్సరాలకు లెక్కకట్టిన సగటువిస్తీర్ణం 15,58,900 ఎకరాలు. దీనికంటే కూడా ఈఏడాది విస్తీర్ణం 11 శాతం తక్కువ. అదిలాబాదు జిల్లాలో ఈ పైరును నిరుడు ఎంత విస్తీర్ణంలో సైతే వేశారో, ఈయేడు కూడా అంతేవిస్తీర్ణంలో వేశారు. కాగా ఒక్క మెదక్ జిల్లాలో అంతకంటే ఎక్కువ విస్తీర్ణంలోనూ, మిగతా జిల్లాలలో తక్కువ విస్తీర్ణంలోను వేశారు.

విశాఖపట్నం,గుంటూరు, నెల్లూరు కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు, మహబూబ్‌నగరం, నల్గొండ జిల్లాల్లో సజ్జప్రధానమైన పంట. రాష్ట్రం మొత్తంలోఈపైరుక్రిందవున్న భూమి విస్తీర్ణంలో సుమారు 89శాతం విస్తీర్ణం ఈ జిల్లాలనిదే.

సకాలంలో వర్షాలు కురవని కారణముగా కృష్ణ, నెల్లూరు, కర్నూలు జిల్లాల్లో పైర్లు ఆలస్యంగా వేసినట్టు తెలియవచ్చింది. కడప జిల్లాలోవర్షపాతం బాగాతక్కువైనందున అక్కడి పంట చేలలో సుమారు 90 శాతము విస్తీర్ణంలో సాధారణ దిగుబడి జరుగడంకూడా కష్టమైపోయింది. తూర్పు గోదావరి, నెల్లూరు జిల్లాల్లో అనావృష్టివల్ల పైర్లకు దెబ్బతగిలింది.

1960 - 61 లో నిర్వహించినపంట కోత ప్రయోగాల ప్రాథమికఫలితాల ప్రాతిపదికపై ఈయేటి ఉత్పత్తి 2,44 800 టన్నులకు అంచనా కట్టడమయినది క్రిందటేడు ఇదే కాలానికి అంచనా వేసిన ఉత్పత్తి 3,81,400 టన్నులు. గత అయిదు సంవత్సరాలకు లెక్కకట్టిన సగటు ఉత్పత్తి 3, 19, 200 టన్నులు. దీనిని బట్టి ఈ సంవత్సరపుఉత్పత్తి అంచనా నిరుటిఅంచనా [illegible] అయిదేళ్ళ సగటు అంచనాకంటే 28 శాతము తక్కువ అయినట్టు తెలుస్తుంది.

ఈరోజు 8-4-61. శనివారము సాయంకాలము 6 గంటలకు ఆంధ్రసాహిత్య పరిషత్తు ఆవరణములో శ్రీ బి. రామరాజుగారు రచించిన "మరుగుపడిన మాణిక్యాలు" అను విస్మృత కవిజీవిత చరిత్రము శ్రీ అదిరాజు వీరభద్రరావుగారికి సమర్పింపబడును. ఈ కార్యక్రమానికి శ్రీ నూకల నరోత్తమరెడ్డిగారు అధ్యక్షులుగా నుందురు. తొయుణ్ణి వేంకట వీరరాఘవాచార్యులుగారు, ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనంగారు ఉపన్యసించెదరు.

కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ

వివిధ రాష్ట్రాలకు ప్రతినిధుల పేర్ల ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యుల పేర్లు నేడు వెల్లడిచేయబడినవి వివిధ రాష్ట్రాలకు కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ ఎవరెవర్ని ప్రతినిధులుగా నియమించినదో అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ప్రకటించినది. ఆ వివరాలు దిగువ ఇవ్వబడినవి:-

(1) ఆంధ్రా:- ఎ. ఎమ్. థామస్ కేంద్ర ఉప మినిస్టర్, ఎం.వి. కృష్ణప్ప కేంద్ర ఉపమంత్రి

(2) అస్సాం:- రాజబహద్దూర్ కేంద్రంలోని మినిస్టర్ ఆఫ్ సేట్ కామర్స్ రామ్‌కిషన్ పంజాబ్ పి.సి.సి. మాజీ ప్రధానకార్యదర్శి.

(3) బిహార్:- హెచ్.సి. దాసప్ప ఎం.పి;డి.తుంపల్లివార్ ఎం.పి.

(4) బొంబాయి:- డాక్టర్ జి.ఎస్. మెల్‌కోటే ఎం. పి. శ్యామ్ ధార్ మిశ్రా ఎం.పి.

(5) ఢిల్లీ:- ప్రొఫెసర్ హుమాయూన్‌కబీర్ కేంద్రంలో మినిస్టర్ ఆఫ్ స్టేట్ ఆర్. ఎం. హజార్నావిస్ కేంద్ర ఉపమంత్రి.

(6) గుజరాత్:- డాక్టర్ బి. వి. కేస్కార్ కేంద్రమంత్రి, డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ ఎం.పి.

(7) హిమాచల్ ప్రదేశ్: బి.కె.పి. సిన్హా ఎం.పి. రాధారమణ్ ఎం.పి.

(8) కేరళ:- యు. ఎస్. మల్లయ్య ఎం.పి. కె.కె పా ఎం.పి.

(9) మధ్యప్రదేశ్: బల్వంతరాయ్ మెహతా ఎం.పి; ఆర్. బి. భగవతి ఎం.పి.

(10) మద్రాస్:- కేంద్రమంత్రి కె. సి. రెడ్డి శాఖ్‌మల్ లైక్ ఎ.ఐ.సి.సి. మాజీ ప్రధానకార్యదర్శి.

(11) మహారాష్ట్ర:- సురేంద్ర మోహన్‌ఘోష్ ఎం. పి. సతీశ్‌చంద్ర కేంద్ర ఉపమంత్రి.

(12) మణిపూర్: లలిత్ నారాయణ కేంద్ర ఉపమంత్రి మహేశ్ శరణ్ ఎం పి

(13) మైసూర్:- కె. రాజారామ్ తమిళనాడు పి.సి.సి.మాజీ అధ్యక్షులు ఆర్.ఎస్. దాగూర్ రాజ్యసభ డిప్యూటీ చీఫ్ విప్.

(14) ఒరిస్సా:- డాక్టర్ జి. ఎస్. మెల్‌కోటే ఎం. పి. విజయసింగ్ నాహార్ పశ్చిమ బెంగాల్ పి.సి.సి. కోశాధికారి.

(15) పంజాబ్:- డాక్టర్ డబ్ల్యు ఎస్. బారిలింగె ఎం.పి అక్బర్ అలీ ఖాన్ ఎం.పి

(16) రాజస్థాన్:- టి. ఆర్. దేవగిరికర్ ఎం పి.ఎం ఘువాథ్ సింగ్ ఎం పి.

(17) ఉత్తరప్రదేశ్:- కె.పి మాధవన్ నాయర్ ఎం పి. ఎ. ఐ. సి. సి. మాజీ ప్రధానకార్యదర్శి జగన్నాథ్ కుశల్ ఎం పి.

(18) పశ్చిమ బెంగాల్:- అబిదలీ కేంద్ర ఉపమంత్రి లాలిరామ్ భగత్ కేంద్ర ఉప మంత్రి.

ఫ్రాన్సుకు ఎగుమతులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7



మీకు వేసే పైపు ఏదైనా సరే-మెటలు, వగైరా లేక గోడపై ఏదైనా సరే వాడికి సరిపైన నీటి సంబంధ అవసరం. అయితే అందుకు మీరు చింతపడ నక్కరలేదు. ఈ పనిని కిర్లోస్కర్ పంపింగ్ సెట్లు చక్కగా నిర్వహిస్తాయి. కిర్లోస్కర్ పంపు సెట్లు శాస్త్రీయ పద్ధతిపై నిర్మించినవి, గట్టివి, అందునని అవి ఎక్కువకాలపు ఎట్టి ఇబ్బందులూ లేకుండా పనిచేస్తాయి. ప్రమత్తకరణ పరికరం కిందకూడా యివి పనిచేస్తాయి. సరిపైన పంపు ఎన్నికలో కావలసిన సాంకేతిక సలహా ఉచితం.

వివరాలకొరకు మీకు దగ్గరలోవున్న మా అథరైజ్డ్ డీలరుని కాని మా కాని వ్రాయండి

కిర్లోస్కర్ బ్రదర్స్ లి. కిర్లోస్కర్ వాడి, జిల్లా సాంగ్లి

STUSA KB:1/61

బ్రాంచి ఆఫీసు:
కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్.
4-5 దుర్గాభవన్, 111 రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్-(ద)

లాంబ్రెట్టా!



రివర్స్‌గేర్‌తో "F L I" 175 సి.సి.-సింగిల్ ఛాసిస్
గరిష్ఠ పవర్: 7 B H P: 4,750 R. P. M.
గరిష్ఠ స్పీడ్: గంటకు 62 కిలోమీటర్లు (గంటకు 38 మైళ్ళు)
ఫ్యూయెల్ కన్‌సంప్షన్: 28.5 కిలోమీటర్లు P. L T. (గ్యాలన్‌కు 80 మైళ్లు) టాంక్ శక్తి: 11.5 L T. (2½ గ్యాలన్లు)

ఆటో రిక్షాలు మరియు రవాణాకు

పనికి వచ్చు చిన్న కార్గోలకు బాగా తగియున్నది.
రు. 400-00 చెల్లించి ఆర్డర్లు రిజిస్టర్ చేయించుకోవలెను.
6 నుండి 9 మాసములలోపున (సుమారుగా) డెలివరీ వుండును.

ఇండియన్ కమర్షియల్ కంపెనీ
ప్రయివేట్ లిమిటెడ్.
గిన్‌వాలా బిల్డింగ్ (పూర్వము కాంతే సైకిల్ & మోటార్ కంపెనీ లిమిటెడ్ ఉన్న ప్రదేశము) మహాత్మాగాంధి రోడ్ సికింద్రాబాద్.
వర్క్‌షాప్ ఫోన్: 74774. బ్రాంచి మేనేజర్: 78774.
(Saba)

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీసు

కాజీపేట స్టేషన్‌లో కాజీపేట క్యాటరింగ్ యూనిట్‌కు 30-6-1981 వరకు 3 మాసములకు దిగువ ఆహార పదార్థముల సప్లయి మరియు యూనిఫారమ్‌ముల ఉతుకుటకు నిర్ణీత ఫారములో టెండర్లు కోరబడు చున్నవి. టెండరు ఫారములు వ్యక్తిగతముగా కాని లేక పోస్టుద్వారా కాని పెట్టుకు రు. 2/- చెల్లించి డివిజనల్ సూపరింటెండెంట్ (క్యాటరింగ్) సికింద్రాబాద్ వారి కార్యాలయమునుండి పొందవచ్చును.

వివరము.	కంట్రాక్టు అంచనా విలువ
1. ముడిపదార్థములు (బియ్యము, పప్పు మొదలగునవి)	రు. 18,500/-
2. మాంసాహార పదార్థములు (గుడ్లు, కోళ్లు, చేప, మటన్)	3,500/-
3. టిఫిన్ ప్రొవిజన్స్	2,000/-
4. స్వచ్ఛమైన నెయ్యి (ఏగ్‌మార్క్)	250/-
5. కేకరీ ఉత్పత్తులు (బ్రెడ్, బన్, వాన్ కకాయ్ మొదలగునవి)	3,000/-
6. వంట నెలకు, బొగ్గు, సాఫ్ట్ కోక్	2,700/-
7. ఉల్లిగడ్డ, అల్లగడ్డ	2,000/-
8. రిఫైన్డ్ వేరు శెనగనూనె	3,000/-
9. పాలు మరియు పెరుగు	6,000/-

టెండరు ఫారములు పోస్టుద్వారా కోరబడే యెడల ఫారము ఏ అంశములకు కోరబడుచున్నదో గుర్తించి పూర్తి పేరు అడ్రసు వ్రాసి పంపవలెను. టెండర్లు సీల్డు కవరులోవుంచి వాటివెంట నమూనాలు అత వరచి పంపవలెను. టెండర్లు డివిజనల్ సూపరింటెండెంట్, క్యాటరింగ్ కార్యాలయము, సికింద్రాబాద్‌కు 7-4 1981 ఉ॥ 11-0 గం. వరకు అందునట్లు పంపించ వలెను. అదే రోజు ఉ॥ 11-15 లకు టెండర్లు తెరువబడును.

గమనిక:- టెండర్ ఫారములు 15-4-81 మధ్యాహ్నం 18-0 గం. వరకు యివ్వబడును మరియు డిపాజిట్ పైకం, డివిజనల్ పే మాస్టర్‌కు 15-4-1981 మధ్యాహ్నం 14-0 గం. లోపు చెల్లించ వలెను.

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

ఆదివారం, ఏప్రిల్ 9

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 "అమరవాణి," సంస్కృత కార్యక్రమము (విజయవాడనుండి రిలే), 7-30 మీరా ఉదయవర్: ఖయాల్, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్ష్ ట్యూన్స్, 8-35 సుబ్బ సంగీత్, 8-45 పిల్లలకు పాటలు, 9-00 "బచ్చోంకేలియే", 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రపగీత్, 1-00 రంగవల్లి, 1-45 విరామ సంగీతం, 1-50 తె-వా, 2-00 ప్రాదేశిక సుగమ్ సంగీత్, 2-10 ఉ-వా, 2.20 బాల వినోదం పిల్లల కార్యక్రమము, 3-00 తరుణభారతి (విజయవాడనుండి రిలే) 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక వార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగరవాణి", 7-00 తె-వా, 7-15 కన్నడ ప్రోతలకు 7-30 నాటిక (ఉర్దూ), 8-00 చిత్రసీమ, 8-30 మీరా ఉదయవర్: ఖయాల్, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఆంగ్లంలో ప్రసంగము, 9-45 గులాం మహ్మద్‌ఖాన్: సారంగి, 10-00 మీరా ఉదయవర్: ఖయాల్ కామోద్, 10-30 వాతావరణ సూచన, వార్తాసార సమాప్తి.

హైద్రాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6.30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 తె. చంద్రమౌళి మారెళ్ళ కేశవరావు: వయొలిన్, పుచ్చా సుబ్బారావు: మృదంగం, 9-30 ప్రసార సమాప్తి.

30.66 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-10 శాస్త్రీయ సంగీతం, 3-30 హైద్రాబాదు ఎ వలె, 4-00 వాతావరణ సూచన, వార్తాసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 తె. చంద్రమౌళి, 8-00 హైద్రాబాద్ ఎ వలె, 9-15 రాగలహరి, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 అమరవాణి సంస్కృత కార్యక్రమం, 7-30 త్యాగరాజ కృతి సమామ్నాయం, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 పాలవెల్లి, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 ఎస్. ప్రభావతి, 1-00 తాళవాద్య కచేరి, 1-30 ఎస్. సి. వసంతకోకిలం, 1-50 తె-వా, 2-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

ప్రత్యేక ప్రసారము
3-00 తరుణ భారతి, 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ఉభయ కుశలోపరి-ప్రోతలఉత్తరాలకు జవాబులు, 7-45 లలిత సంగీతం: సి. సుబ్బరాజు, 8-00 టి. ఆర్. సుబ్రహ్మణ్యం, 9-00 ఆం-వా, 9-15 లలిత సంగీతం: సి. సుబ్బరాజు, 9-30 ఢిల్లీనుండి రిలే, 9-45 వి. జి. జోగ్: వయొలిన్. 10-00 ఎస్. ప్రభావతి, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

బిహార్‌లో పంచదార పరిశ్రమ

చక్కెర నిల్వలు మిగిలి విపరీత పరిస్థితి

పాట్నా, ఏప్రిల్ 7

బిహార్‌లో పంచదార నిల్వలు పేరుకోపోయినందువల్ల ఇక్కడి పంచదార పరిశ్రమ తీవ్రమైన పరిస్థితిని ఎదుర్కొనవలసి వస్తున్నది.

బిహార్ రాష్ట్రంలో 28 చక్కెర ఫ్యాక్టరీలున్నాయి. 1959-60 పంట కాలములో 98783 వేల మణుగుల చెరుకు గానుగ వేయబడి 8846040 మణుగుల పంచదార ఉత్పత్తి చేయబడినది. 1980-81 లో 84122 వేల మణుగుల చెరుకు రసము తీయబడి 7966 వేల మణుగుల చెరకు ఉత్పత్తి చేయబడినది. ఇంకా 15610 వేల మణుగుల చెరుకు గానుగాడవలసి ఉన్నది, ఈ విధంగా ఉత్పత్తిఅయిన పంచదార అమ్ముడుపోక నిలువ పెరుగుతున్నది.

జనన, మరణాల లెక్కలు

రాష్ట్రాల ఆరోగ్యశాఖా కార్యదర్శులు, డైరెక్టరుల సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

జననాలు, మరణాల రిజిస్ట్రేషను పద్ధతిని మెరుగుపరిచే విషయాన్ని పరిశీలించేందుకు రాష్ట్రాల ఆరోగ్యశాఖా కార్యదర్శులు, డైరెక్టరుల సమావేశం యీనెల 18 వ తేదీనుంచి యిక్కడ జరుగుతుంది. అయిదు రోజులపాటు జరిగే యీసమావేశానికి దేశీయాంగ మంత్రి, శ్రీ లాల్ బహాదూర్ శాస్త్రి ప్రారంభోత్సవం జరుపుతారు.

అతి ప్రధానమైన యీ లెక్కల రిజిస్ట్రేషనుకు సంబంధించిన సమస్యను గురించి యిదివరకు కొందరు నిపుణులూ, కొన్ని సంఘాలూ పరిశీలన జరిపాయి. అయితే, దేశానికంతకూ ఒకే ఒక పద్ధతి రూపొందించేందుకు గట్టి కృషి జరగలేదు పాలక సంబంధమైన ఆర్థిక సంబంధమైన యిబ్బందులను దృష్టిలో పెట్టుకొని జనన, మరణాల నమోదు కార్యక్రమంలో ఒకే పద్ధతిని రూపొందించేందుకు యీసమావేశం ప్రయత్నిస్తుంది.

జననాలను గురించి, మరణాలను గురించి సర్వంధంగా సమాచారము అందజేయడం, గ్రామ, నగర ప్రాంతాలలో రిజిస్ట్రేషను కార్యాలయాలను తెరవడం, సాలుకొకసారి జనన, మరణాల లెక్కల ప్రచురించడం-యీ మొదలైన విషయాలను గురించి యీసమావేశములో చర్చలు సాగుతాయి.

హైద్రాబాదు జిల్లా పరిషత్తు

హైద్రాబాద్, ఏప్రిల్ 7

1980-81 వ ఆర్థిక సంవత్సరము ముగింపు సందర్భంగా హైద్రాబాదు జిల్లా పరిషత్తు కార్యాలయములో ఈ నెల 5 వ తేదీన ఒక సమావేశంలో ప్రసంగిస్తూ పరిషత్తు అధ్యక్షుడు డా॥ ఎం.ఎన్. లక్ష్మీనరసయ్య కడచిన సంవత్సరంలో జిల్లాపరిషత్తు అధికార్లు సిబ్బంది తమ బాధ్యతలను ప్రశంసాపాత్రంగా నిర్వర్తించారని ప్రస్తుతించారు. వీరు ముమ్ముందు ఇతోధికోత్సాహంతో కృషిసాగిస్తూ ప్రజాస్వామిక వికేంద్రీకరణకు సంబంధించిన బృహత్తర పథకాలను విజయవంతం చేయడానికి తృతీయప్రణాళికా లక్ష్యాలను సిద్ధింపజేయడానికి తోడ్పడాలని అన్నారు.

ఈసమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ, పరిషత్తు అధ్యక్షుడు ఉద్బోధించిన విధంగా సిబ్బంది నడుచుకొని ప్రజానీకంపట్ల సుహృద్భావాన్ని ప్రదర్శిస్తూ ప్రజాస్వామిక వికేంద్రీకరణ పథకాన్ని సఫలం చేయాలనీ అన్నారు.

పరిషత్తు కార్యదర్శి వందన సమర్పణ చేశారు.

హాలండులో టాగూర్ శతజయంత్యుత్సవాలు

ప్రధాన పోషకురాలుగా నెదర్లాండ్సు రాణి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

నెదర్లాండ్సులో టాగూరు శతజయంత్యుత్సవ గౌరవ సంఘానికి ప్రధాన పోషకులుగా ఉండడానికి నెదర్లాండ్సు రాణి అంగీకరించారు.

ఈ గౌరవ సంఘంలో సభ్యులు వీరు: దచ్ ప్రధానమంత్రి, విద్యామంత్రి, విద్యామంత్రిత్వశాఖ కార్యదర్శి, నెదర్లాండ్సులోని భారతరాయబారి, భారతదేశంలోని నెదర్లాండ్సు రాయబారి. ఒక కార్యనిర్వాహక వర్గం కూడా యేర్పాటుచేయబడింది.

హాలండులో టాగూర్ శతజయంత్యుత్సవాల నిర్వహణకు భారీయెత్తున సన్నాహాలు సాగుతున్నాయి. ఈఉత్సవాలలో టాగూర్ నాటకాలు ప్రదర్శించబడతాయి. టాగూర్ పైప్రముఖుల ఉపన్యాసాలుంటాయి టాగూర్ గీసిన వర్ణచిత్రాలప్రదర్శన వుంటుంది.

శ్రీ జె. కె. గాల్‌బ్రైత్‌కు రాయబారి చాగ్లావిందు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

అమెరికాలోని భారతీయ రాయబారి శ్రీ ఎమ్. సి. చాగ్లా భారతదేశములో అమెరికా రాయబారిగానియమితులైన శ్రీ జాన్ కెన్నెత్ గాల్‌బ్రైత్, ఆయన భార్య గౌరవార్థం వాషింగ్‌టన్‌లో భారతీయ రాయబార కార్యాలయంలో ఏప్రిలు 4 వ తేదీన విందుచేశారు. న్యాయమూర్తి వారెన్ ఆయనభార్య, న్యాయమూర్తి డిగ్లాస్, ఆయన భార్య శ్రీమతి చెస్టర్ బౌల్సు, రాయబారి ఎవరిల్ హారిమన్, సర్ విలియం, శ్రీమతి ఇలిఫ్ ప్రభృతులు విందుకు అతిథులుగావోజరైనారు.

నగర వార్తలు

శ్రీమదష్టోత్తర శతభాగవత సప్తాహ జ్ఞానయజ్ఞము

సుప్రసిద్ధ పౌరాణికులగు బ్రహ్మశ్రీ నారాయణభట్ల కృష్ణమూర్తి శాస్త్రిగారు శ్రీ ప్లవ సంవత్సర అధిక జ్యేష్ఠ శుద్ధ నవమి మంగళవారము మొదలు పూర్ణిమ మంగళవారము వరకు (28.5.81 నుండి 30-5-81) శ్రీమదష్టోత్తర శతభాగవత సప్తాహ జ్ఞానయజ్ఞమును లోక కల్యాణార్థము హైద్రాబాదు నగరములో జరుప నిశ్చయించినారు.

ఈ జ్ఞానయజ్ఞమున 108 మంది విద్వాంసులు శ్రీమద్భాగవతమును సంపూర్ణ పారాయణము గావింతురు. వేదవిదులు చతుర్వేదములు పారాయణము చేయుదురు. ప్రతిదినము శ్రీ గాయత్రి శ్రీ వాసుదేవమంత్ర జపము హోమము జరుగును. సుప్రసిద్ధ విద్వాంసులు వైదికసంస్కృతిపై భక్తిజ్ఞాన ప్రబోధకములగు ఉపన్యాసము లొసగుదురు. యజ్ఞయుగ ప్రవర్తక అనంత శ్రీ కరపాత్రతీర్థ యతివర్యులు విచ్చేసి తమ సన్నిధిచేతను, ప్రవచనములచేతను జ్ఞానయజ్ఞమును జయప్రద మొనర్చగలరని భావింపబడుచున్నది.

జగత్కల్యాణ ప్రదమగుఈసప్తాహ జ్ఞానయజ్ఞమునకు ముప్పదివేల రూప్యముల వ్యయము కాగలదని అంచనా వేయబడినది. దీనిలో శ్రీ కృష్ణమూర్తి శాస్త్రిగారు పదివేల రూప్యముల విరాళములను వేయించియున్నారు. ఇందులో అయిదువేల రూప్యములు ప్రోగైనవి. ఇట్లుశాస్త్రిగారు సేకరించిన యీ పదివేలుగాక మిగిలిన యిరువదివేల రూప్యములు సేకరించుటకు కృషి జరుగుచున్నది.

ట్రయల్ మేచెస్

ఆంధ్రప్రదేశ్ లన్‌టెన్నిస్ అసోసియేషన్ ట్రయల్ పోటీలను లేడీ హైదరీక్లబ్‌లో యీ నెల 13,14 తేదీలలో సాయంత్రం 4-30 గంటలకు ఏర్పాటు చేసింది. యూరప్‌కు వెళ్ళే భారత క్రీడాకారుల జట్టులో చేరుటకు ఢిల్లీలో జరిగే ఫైనల్ సెలెక్షన్ పోటీలలో పాల్గొనుటకు వీలుగా యీ పోటీలలో రాష్ట్రజట్టును యెన్నుకోవటం జరుగుతుంది.

వైద్యుల గోష్ఠి

దేశీయ వైద్యసంఘ హైద్రాబాదు శాఖ మెడికల్ సైన్సెస్ అకాడమీ, జనరల్ ప్రాక్టీషనర్ల కళాశాల సంయుక్త ఆధ్వర్యాన ఒక గోష్ఠి సమావేశం యీనెల 9 వ తేదీ సాయంత్రం సుల్తాన్‌బజారు దేశీయ వైద్యసంఘం హాలులో జరుగుతుంది. మెడికల్ డైరెక్టర్ మేజర్ కె. ఎస్. రావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారు.

శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషానిలయంలో

యీ నెల 9వ తేదీ సాయంత్రము శ్రీ కల్లూరి సుబ్బారావు (రాజమండ్రి) "సంగీత సాహిత్య" రీతులు అనే విషయముపై ప్రసంగిస్తారు.

ఆంధ్ర భాషాభివర్ధని ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

జనగామ, ఏప్రిల్ 7

ది 2-4-81 న ఆంధ్రభాషాభివర్ధని ఉన్నత పాఠశాల 16 వ వార్షికోత్సవము కవి సన్మానము జరుపబడెను. జిల్లా పరిషత్తు హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. సత్తయ్యగారు అధ్యక్షత వహించిరి. శ్రీ సి. రామయ్యగారు ప్రార్థన జరిపిరి. పాఠశాల పాలకవర్గపు గౌరవ కార్యదర్శి శ్రీ పెద్ది నారాయణగారు వార్షిక నివేదిక చదివిరి. ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సి. హనుమంతరావు పాలకవర్గ సభ్యులు శ్రీ చంద్రాయాదగిరిగారు ఉపన్యసించిరి.

సుప్రసిద్ధాంధ్రకవులు జంధ్యాల పాపయ్యశాస్త్రి "కరుణశ్రీ" గారికి పెద్దినారాయణగారు శాళ్ళూరు శాలువ మరియు అర్ధమాట పదవోర్లతోసన్మానించిరి. చిట్టిమల్లె శంకరయ్య పంచరత్నములు సమర్పించిరి. శ్రీ ఎనిశెట్టి వీరయ్యగారు పద్యములను సమర్పించిరి. సి. హనుమంతరావుగారు పాపయ్యశాస్త్రిగారి రచనలనుగురించి ఉపన్యసించిరి.

పాపయ్యశాస్త్రిగారు విద్యార్థులకు చక్కని సందేశమిచ్చిరి. ఆంధ్రత్వ ప్రాశస్త్యమును వివరించి దానిని విద్యార్థులు కాపాడవలెననిరి. విద్యార్థులు కర్తవ్య పరాయణులు, దేశభక్తి పూరితులు కావలెనని సెలవిచ్చిరి. అధ్యక్షులు సత్తయ్యగారు వార్షికోత్సవ ప్రాశస్త్యమును వివరించిరి.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి. హనుమంతరావుగారి కృతజ్ఞతాభివందనలతో సభ దిగ్విజయముగా ముగిసెను.

ఈ సభకు పురప్రముఖులు, పాలకవర్గ సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు హాజరైరి.

పాలసీలు వాసవారాలు

మెసర్స్ కల్వసూర్యవారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు
ఫోన్ నెం. 4412
హైద్రాబాద్, ఏప్రిల్ 7
(క్వింటల్ ధరలు)

వానకరాంలు	58-00 59-00
గర్కులు	51-00 58-00
సాలకుర్కులు	56-00 58-00
24 పంబర్లు	64-00 66-00
బంగారుతీగెలు	67-00 71-00
గుజ్జలు	58-00 60-00
గొట్టెమియ్యం	49-00 51-50
కుసుమమియ్యం	58-00 60-00
దొడ్డమియ్యం	52-00 54-50
వెంబర్లు గో॥	67-00 69-00
పాంబర్లు	67-00 71-50
కొత్తపాంబర్లు	62-00 66-00
మాకలు	30-00 40-00
వరంగల్ పాం. పా॥	75-00 75-50
బన్సి గోధుమలు	58-00 60-00
కర్పతి గోధుమలు	58-00 61-00
కుస్మలు	50-00 52-00
కందులు పెద్దవి	39-50 41-50
కందులు చిన్నవి	37.50 39-50
మినుములు	52-00 55-00
పెసలు	42-00 48-00
బెల్లం కొ॥	25-00 35-00
పెసర్లు కొ॥	53-00 55-50
తె॥ కొన్నలు	35-50 38-50
ప॥ కొన్నలు	31-50 33-00
మిరపకాయలు	95-00 140-00
పసుపు	85-00 98-00
ఉల్లిగడ్డ కొ॥	10-00 13-00
చింతపండు కొ॥	65-00 90-00
నల్ల పులుపలు	32-00 33-00
తెల్లనువ్వులు	150-00 174-00
పర్దలు	36-00
పెద్ద కందిపప్పు	56-00 57-00
చిన్న కందిపప్పు	51-00 52-00
పెసరపప్పు	53-00 54-00
పెసరపప్పు	74-00 76-00
మినుపపప్పు	71-00 73-50
అముదాలు	65-00 67-00
లంకపిండి	44-00 45-00
ఇలాతిచాన చి॥ 18	84-00 88-00
యెర్ర నువ్వులు	130-00 140-0
యెర్ర బొబ్బర్లు	
అల్లం	52-00 54-00
యెల్లిగడ్డ	30-00 55-00
పల్కునూనె	212.50
ధనియాలు	90-00 95-00

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టిన సరుకులు పంపవచ్చును; తెప్పించుకోవచ్చును.

వెండి, బంగారుధరలు

సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య సిద్ధంబర్ బజారు
ఫోన్ నెం.4890.
హైద్రాబాద్, ఏప్రిల్ 7

బంగారం	189-75
ఆభరణ నీవులు	140-00
పవరన్	94-50
వెండి 100 తు.	288-00
చిల్లర	2-87

పసిఫిక్ ఐరోపా దేశాలకు యు.ఎస్. సైనికులు

వాషింగ్టన్, ఏప్రిల్ 7

వచ్చే సంవత్సరం పసిఫిక్ మరియు ఐరోపా ప్రాంతాలకు వేలాది యునైటెడ్ స్టేట్సు పోరాట సైనికుల పంపడానికి యు.ఎస్. సైనిక మరియు పౌర అధికార్లు ప్లానుల సిద్ధంచేశారు. కమ్యూనిస్టు ప్రమాదంగల గెరిల్లా చర్యలు కొనసాగే దేశాలకు ఈ సైనికులు పంపబడుతారు.

కెన్యా మంత్రి రాజీనామా

నైరోబి, ఏప్రిల్ 7

కెన్యా పనుల శాఖామంత్రి ఇబ్రాహిం నాథూ కెన్యాటా సమస్యలపై మంత్రి పదవికి రాజీనామా ఇచ్చారు. ఈ సమస్యపై మంత్రివర్గం నుండి వైదొలగుతున్న మూడవ మంత్రి ఈతను.

దక్షిణ వియత్‌నామ్‌లో తిరుగుబాటుదారులు

సైగాన్, ఏప్రిల్ 7

కమ్యూనిస్టు అనుకూల తిరుగుబాటుదారుల అణచే పనిని దక్షిణ వియత్‌నామ్ సైన్యంఉపక్రమించినది.

శ్రీ రాజేశ్వర దయాళ్

న్యూయార్క్, ఏప్రిల్ 7

కాంగోలో సమితి ప్రత్యేక ప్రతినిధి శ్రీ రాజేశ్వర దయాళ్ వచ్చే వారం లియోపాల్డువిల్లికి వెళ్ళుతున్నారు. అప్పటివరకు కాంగోపై జనరల్ అసెంబ్లీ చర్చ పూర్తి అవుతుంది.

నేడే చూడండి! నేడే చూడండి!

4 వ సంయుక్త వారం!

ఇంతవరకూ లక్షలాది ప్రజానీకము నాకర్షించి కనకవర్షమును కురిపించుటలో రికార్డులను అధిగమిస్తూ చూచిన వారికి మళ్ళీ మళ్ళీ చూడాలనిపిస్తున్న చిత్రం!



ప్రసాద్ ఆర్టు పిక్చర్సు వారి

భార్యాభర్తలు

దర్శకుడు: ప్రత్యగాత్మ. నిర్మాత: ఎ. వి. సుబ్బారావు. సంగీతం: రాజేశ్వరరావు.

తా॥ నాగేశ్వరరావు, కృష్ణకుమారి, రేలంగి, సూర్యకాంతం, గుమ్మడి, నిర్మల, రమణారెడ్డి, సంధ్య, పద్మనాభం, గిరిజ. మొ॥

కమల్ రాజేశ్వర్ శ్రీనివాస్
హైద్రాబాద్ సికింద్రాబాద్ వరంగల్

నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.
10-4-81 నుండి కమల్, రాజేశ్వర్ లలో ప్రతిదినము మ్యాట్నీలు కలవు. —నవయుగ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

జంట నగరములలోని సినిమా ప్రేక్షకులు వేనోళ్ళ పొగడుచున్న అద్భుత పౌరాణిక చిత్రము.

తా: అంజలీదేవి, నాగేశ్వరరావు, రేలంగి, సి. ఎస్. ఆర్. సంధ్య తదితరులు.

దర్శకత్వం: రామారావు సంగీతం: రాజేశ్వరరావు

సాగర్ అలంకార్ రామా
హైద్రాబాద్ సికింద్రాబాద్ వరంగల్

ఆటలు: 2-30, 6-0, 9-30.
(Trupix) —విజయ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

జంటనగరములలో విజయవంతముగా నడచుచున్నది.

జార్ ప్రొడక్షన్స్

రేష్మి-రుమాల్

తా: షకీల, మనోజ్, కమల్ కపూర్, సమ్మి, మారుతి, శివరావ్, కె. యస్. సిగ్

ప్రభాత్ ప్యారడైజ్
హైద్రాబాద్ సికింద్రాబాద్

నేడు, రేపు 3 ఆటలు: 2-30, 6-30 మరియు 9-30.
— మూవీస్ (ప్రయివేట్) లిమిటెడ్ విడుదల.

మూసాబిల్డింగ్ ఆబిడ్‌రోడ్‌నందు రేపు ఆదివారము

1-0 గం॥ వేలం

హైద్రాబాద్ నవాబుల ప్యాలెస్‌నుండి సేకరించబడిన

అపురూప వస్తువులు!

క్యూరియోస్, పూర్వపు చైనా పాలరాతి విగ్రహములు, కంచు విగ్రహములు, ఇంగ్లీషు క్రాకరీ, కట్లరీ, గాజు వస్తువులు, ఇ. పి. వేర్, చాందిలరీలు, బుట్టలు, తివాచీలు, డ్యూరీలు, ఐరన్ సేఫ్‌లు, విద్యుత్ దీపాలు, రిఫ్రిజిరేటర్ మరియు అనేక రకముల అలంకరణ వస్తువులు, ఫర్నిచర్.

నేడు తనిఖీ

జె. మూసా అండ్ సన్స్,

ఆక్షనీర్స్, క్రాంచి మూసా బిల్డింగ్, ఆబిడ్‌రోడ్. ఫోన్: 4949.

కొనవద్దు

సమస్త జనులకు తెలియజేయునది.

హైద్రాబాద్, కిషన్‌గంజ్ నివాసి శ్రీ M. K. చిన్న బాలయ్య కొడుకు శ్రీ M. K. విఠల్ ఈ క్రింద ఇవ్వబడిన ఆస్తిని తన స్వంతముగా చూపుచూ అమ్మజూపుచున్నారు. ఆ ఆస్తి పైన అతనికి ఎలాంటి హక్కు లేదు. సదరు ఆస్తి నా క్లయింటుఅయిన M. K. పెద్ద బాలయ్యగారి భార్య శ్రీమతి M. K. లింగమ్మగారికి చెందినది. అందుచేత ఆ ఆస్తిని శ్రీ M. K. విఠల్ నుండి ఎవరూ కొనవద్దని అందరికీ హెచ్చరిక.

ఆస్తి వివరములు :-

(1) ఇంటి నెం. 15-2-243 (767 పాత నెంబరు) చౌడ్ మహాల్‌గంజ్, హైద్రాబాద్.

(2) ఇంటి నెం. 15-2-645. కిషన్‌గంజ్, హైద్రాబాద్.

(3) వంజగుట్ట లక్ష్మణమక్ ప్రక్కన శ్రీమతి M. K. రాజమ్మ గారి పేరుతో నున్న ఒక ఇల్లు.

వెంకట్రావుదేశాయి,

అడ్వొకేట్, గౌలిగూడ చమన్- హైద్రాబాద్.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

తిరిగి పిలువబడుచున్న టెండర్ నోటీసు

దిగువ నుదాహరించిన వస్తువుల సప్లయికి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి:

	అంచనా మొత్తం
1. కుష్ఠ గృహమునకు వంట చెఱకు, బొగ్గు మరియు ఇతర వస్తువుల సప్లయి.	రు. 19,000/-
2. పి. డబ్ల్యు. పి. ఎస్‌కు వంట చెఱకు, బొగ్గు, ఇతర వస్తువుల సప్లయి.	రు. 8,000/-

రేట్లన్నీ సేల్స్‌టాక్స్ కలుపుకొని వుండవలెను. కోరబడిన డిపాజిట్ 2%ను స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్, సిటి బ్రాంచీలో చెల్లించవలెను. చెల్లించిన డిపాజిట్ చలాన్‌తోగల సీల్డు టెండర్లు "ఆరోగ్యావసరములకు 1961-62కు టెండర్" అని పేర్కొని అట్టి వాటిని దిగువ సంతకము చేసిన వారికి 12-4-1961 మధ్యాహ్నం 1-0 గం. వరకు అందునట్లు పంపవలెను. పేర్కొనబడిన తేది సమయము తరువాత వచ్చు టెండర్లు అంగీకరించబడవు.

రకము పరిమాణములకు సంబంధించిన పూర్తి వివరములు మరియు నిర్ణీత ఫారమును హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (హెల్త్ సెక్షన్) నుండి పని రోజులలో ఉ॥ 11-0 నుండి సా॥ 5-0 గం. మధ్య పొందవచ్చును.

(సం) కమీషనర్

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

పెరిగి పోతున్న ప్రమాదాలు- వాని నివారణ

ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా డా॥ సి. మణి ప్రసంగం

హైదరాబాదు, ఏప్రిల్ 7

"అంటు వ్యాధుల నివారణకై సాగించే కృషి ఫలించటం లోనూ, శీఘ్రగతిని పారిశ్రామికాభివృద్ధి సాధించటంలో నూఆగ్నేయాసియా దేశాలకు ప్రమాదాలను ఎదుర్కోవలసిన తీవ్రపరిస్థితి సంభవించవచ్చు" అని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రాంతీయ డైరెక్టరు డా॥ సి. మణి ప్రపంచ ఆరోగ్య దినోత్సవమగు ఏప్రిల్ 7 వ తేదీన కొత్తఢిల్లీ నుంచి విడుదల చేసిన ఒక ప్రకటనలో ఉద్ఘాటించారు. ఈ సంవత్సరపు నినాదం- "ప్రమాదాలు, వాటి నివారణ".

ఆయన ఇంకా ఇలా అన్నారు:- జీవిత వలయంలో వ్యాధిని తప్పించుకోవటం దుస్సాధ్యం అని భావించబడిన రోజులు ఉన్నాయి. మానవుని విజ్ఞానానికి శక్తికి అతీతమైనవిగా అంటువ్యాధులు పరిగణించబడ్డాయి. వైద్యశాస్త్రం పురోగమించటంతో, వీటన్నిటికి పరిష్కార మార్గాలు దొరికాయి. ఈ నాడు దాదాపు అన్ని వ్యాధులను నిరోధించడానికి, పోనీ కనీసం అదుపులో పెట్టడానికైనా తగిన విషయజ్ఞానం మానవులకు అబ్బింది.

పెక్కు అభివృద్ధియుత దేశాలలో ఈనాడు అంటువ్యాధులు మరణాలకు దారితీసే ప్రధాన కారణాలలో ఏ మాత్రం చేరబోవు. ఐతే దానికి బదులు మరొకటి ముందుకు వచ్చింది. అదే ప్రమాదాలు. చాలా దేశాలలో 5-19 వయస్సు మధ్య పిల్లలు ప్రమాదాల మూలముగానే ఎక్కువగా మృత్యువువాత పడుతున్నారు. ఇతర అన్ని వ్యాధులమూలముగాచనిపోయే వారికంటే ప్రమాదాలవల్ల పోతున్న వారే ఎక్కువ. ప్రపంచములో రోడ్ల మీద ప్రమాదాలకు గురయి రోజుకు 1000 మంది వంతున అసువులు కోల్పోతున్నారు.

వ్యాధి నివారణకు ఏ విధానమైతే తోడ్పడిందో అదే విధానాన్ని ప్రమాదాలకు కూడా వర్తింపజేయాలి. ఏ రోజు కారోజు వాటి స్వభావం, జరుగుతున్న కారణము మరింతగా సువ్యక్తమవుతున్నది. ఇంతవరకు వీటిపై జరిపిన పరిశీలనలబట్టి ప్రమాదాలనేవి ఏదో దురదృష్టవశాత్తూ మానవునికతీతమైన విధంగా జరిగినవిగావు, కొన్ని సంఘటనల మూలముగా తటస్థించేవేనని తేలింది. ఆ సంఘటన లేవో ప్రమాదం సంభవించక ముందే ఊహించి నివారించటం అసాధ్యమైన విషయము గాదు.

ఆగ్నేయాసియా ప్రాంతములోని దేశాలలో అంటు వ్యాధుల నిరోధానికి, పారిశుద్ధ్య వాతావరణం విరివిగా కల్పించడానికి వైద్య సేవలో అధికతర ప్రాధాన్యత ఇవ్వవలసి ఉండటం సహజం. ఈ రంగాలలో విజయము సాధించడము తోనూ, పరిశ్రమలు, పట్టణాలు అతివేగంగా అభివృద్ధి కావడముతోనూ, ప్రమాదాల సమస్యను ఎదుర్కోవలసి వస్తుంది ఉదాహరణకు సింహళం తీసుకోండి. వ్యాధి నిరోధక కార్యక్రమాలలో ఆదేశం సాధించిన ప్రగతి 1956 మరణ సంఖ్యలలో ప్రతిబింబిస్తోంది. ఐతే ఆ లెక్కలలో ప్రజల మరణాలకు ప్రధానకారణాలలో ప్రమాదాలు ఐదవదని వెల్లడైంది.

ప్రధాన కారణం

మామూలుగా తెలిసిన వాటికంటే అతి ప్రమాదమైనవి, పెద్ద ప్రమాదం కానివి ఇంకా ఎన్నో తెలియని ప్రమాదాలు జరుగుతూ ఉండటం సాధ్యమే. ఐతే వాటి లెక్కలు లభ్యం కానందువల్ల, ఆవార్తలు సక్రమంగా చేరవేయనందుచేత అవి మన దృష్టికి రాకపోవచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకారముతో 1957 లో భారత దేశం (నాగపూరు) లోనూ, 1956-57 లో ఇండోనీషియా అనుపత్రుల లోనూ జరిపిన గణాంక పరిశీలనను బట్టి మరణాలకు ప్రధానకారణాల ఐదింటిలో ప్రమాదాలు కూడా ఒకటి అని తేలింది.

కనుక, ప్రమాదాల నివారణా రంగంలో ఇకనైనా నాంది పలికి, పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థ తెచ్చిపెట్టే సమస్యలను గుర్తించని దేశాల స్థితి చూచి అయినా, మేలు పొందటము మంచిది.

ప్రమాదాలు ఎక్కువగారోడ్లమీద, ఫ్యాక్టరీలో, క్రింద పడటము వల్ల, నీళ్ళలో మునిగిపోవడము వల్ల, విషం వల్ల లేదా ఇంటిలో జరిగేవి మొదలైనవన్నీ అవి జరగటానికి గల కారణాలు వాటి నివారణకు తీసుకోదగిన చర్యలు తెలియక పోవటము వల్లనే తటస్థిస్తూఉంటై.

ఈరంగంలో ప్రజాసేవకు అలవాలమైన అవకాశాలు, రవాణా సంస్థలు, ఆటోమొబైలు సంఘాలు, ఫ్యాక్టరీ నిర్వాహక సంస్థలు, కార్మికసంఘాలు, పౌర పరిపాలనా సంస్థలు, పాఠశాలలు, మహిళా, శిశుసంక్షేమ సంస్థలు, ఇతర స్వచ్ఛంద సేవా సంస్థలు కల్పిస్తున్నాయి.

ఈ ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భాన, తోటివాళ్ళ క్షేమ స్థితి గురించి, చట్టంతో సహకరించడం, కొద్దిగా ముందుచూపు ప్రదర్శించవలసిన విషయముపై అన్ని తరగతుల ప్రజలు దృష్టి ప్రసరించేలా తీవ్రంగా కృషి సల్పబడుతుందనే నా నమ్మకం. ఈ మాత్రం ప్రతి వ్యక్తి జాగ్రత్త వహిస్తే ఏటేటా అర్థరహితమైన దారుణ మరణాలను సులభంగా నివారించ [illegible] రోజు ఇంకొకరి పిల్లవాడే గురిశావచ్చు. రేపు మీ పిల్లవాడే గురి అవుతాడేమో!

ఒరిస్సా శాసన సభకు 50స్థానాలకు పోటీ

ఉత్కళ పి. ఎస్. పి. నిర్ణయం

కటక్, ఏప్రిల్ 7

జూన్ నెల మొదటివారంలో జరుగనున్న ఒరిస్సాశాసనసభ ఎన్నికలలో 140 స్థానాలకుగాను ప్రజాసోషలిస్టు పార్టీ 50 స్థానాలకు పోటీచేస్తుంది.

ఉత్కళ ప్రజాసోషలిస్టు పార్టీ పార్లమెంటరీ కమిటి సమావేశమై కొన్ని స్థానాలకు అభ్యర్థుల సెలక్టు చేసింది. ఈ నెల 15వరకు మిగతా అభ్యర్థుల ఎంపిక గూడా పూర్తి కాగలదు.

పామర్రు లలిత కళా సమితి

పామర్రు, ఏప్రిల్ 7

జిల్లా పరిషత్ హైస్కూలులో శ్రీ చావలి వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతన లలిత కళా సమితి కార్యనిర్వాహక వర్గ సమావేశం జరిగింది.

శ్రీయుతులు గోవింద వల్లభపంత్ బి.ఎస్. కృష్ణ శ్రీ పాద సుబ్రహ్మణ్య శాస్త్రి, నాళం కృష్ణారావు, ఎం. రామచంద్రరావు ముత్తా వెంకట సుబ్బారావు, జాగర్లమూడి కుప్పుస్వామి చౌదరి, డాక్టరు ఏకెళ్ళ శ్రీరాములు చౌదరిగార్లు దివంగతులయినందులకు చింతిల్లుచూ వారి యాత్మలకు శాంతిచేకూర్చ భగవంతుని ప్రార్థించారు.

దేశోద్ధారక శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి దేశసేవను, భాషాసేవను గొనియాడి, వారి స్మారక చిహ్నమును హైదరాబాద్‌లో స్థాపింప ఆంధ్రమహాజనులను అభ్యర్థించారు.

లలిత కళాసమితి 5వ వార్షికోత్సవమును ఏప్రిల్ మాసాంతములోపల జరుపుటకు నిర్ణయించారు. కార్యదర్శి శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునరావుగారు అభివందనము అర్పించారు.

వేజ్‌బోర్డుల సిఫార్సుల అమలుకు శాసనం చెయ్యాలి

సర్వారాయ టెక్స్‌టైల్స్ కార్మికుల మహాసభ తీర్మానం

కాకినాడ, ఏప్రిల్ 7

సర్వారాయ టెక్స్‌టైల్స్ స్టాఫ్ అండ్ వర్కర్సుయూనియన్ ద్వితీయ వార్షిక మహాసభ కాకినాడ మంత్రిపాగడ వారి సత్రం ఆవరణలో సంఘాధ్యక్షులు శ్రీ మాదభూషి భావనాచారి అధ్యక్షతను 1-4-61 ఉదయము 10 గంటలనుండి జరిగెను.

మహాసభను ప్రారంభించుతూ శ్రీ సి. వి. కె. రావు (మున్సిపల్ కౌన్సిలరు) పీడిత ప్రజలు తమ సంఘటిత శక్తిసామర్థ్యాలద్వారా ఎన్నో చట్టాలను సాధించుకోగలిగినా పెట్టుబడిదారీ పీడితవర్గాలు కుటిలపన్నాగాల్తో ఆ చట్టాలను అమలు జరుగకుండా చూచుచున్న విధానాన్ని వివరించారు. కార్మికులంతా తమ హక్కుల సాధనకు సంఘటిత పడి ముందుకు పోవాలన్నారు.

శ్రీదామిశెట్టిపార్థసారథి, జనాబ్ డాక్టరు హుసేన్, జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు - పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ డాక్టర్ మర్ల కాశీ విశ్వనాథం, (మున్సిపల్ కౌన్సిలరు); చుట్టల కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ దోనెకోదండరావు (మున్సిపల్ కౌన్సిలరు), బోటువర్కర్సు యూనియన్ అధ్యక్షులు శ్రీ నీలపల్లి వీరభద్రరావు (మున్సిపల్ కౌన్సిలరు) - పిఠాపురం కిర్లంపూడి సుగర్ మిల్సు స్టాఫ్ అండు వర్కర్సు యూనియన్ కార్యకర్తలు జనాబ్ షరీఫ్, శ్రీ యర్రమిల్లి నరసింహారావు, శ్రీ వడ్లమూరి లక్ష్మణస్వామి, శ్రీ కొండేపూడి సూర్యనారాయణ - తణుకు ఆంధ్రా సుగర్స్ స్టాఫ్ అండ్ వర్కర్సుయూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ చుండ్రుపట్ల రామన్న - తణుకు శ్రీఅక్కమాంబా టెక్స్‌టైల్స్ స్టాఫ్ అండ్ వర్కర్సు యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీబొల్లంపల్లి రామచంద్రరావులుకార్మికసంఘం యొక్క అభివృద్ధిని ఆకాంక్షించుతూ సందేశములు యిచ్చిరి. ఆ సందేశములలో కొత్త పన్నులవల్ల - అధిక ధరలవల్ల దుర్భరమైపోవుచున్న సామాన్య పౌరజీవితమును చక్కబరచుకొనవలసిన బాధ్యత సంఘటిత కార్మికోద్యమంపైనా, ప్రజా ఉద్యమాలపైనా ఉన్నదన్నారు.

అధ్యక్షులు తమ ప్రసంగములో పరిపుత్వ యంత్రంలో విపరీత పలుకు లడిగలిగియున్న యజమానులను చాకచక్యముగా ఎదుర్కొని యూనియన్ సాధించిన విజయాలను వివులపరిచిరి.

మహాసభలో (1) వేజ్‌బోర్డులసిఫార్సుల అమలుకు శాసనం చెయ్యాలనీ (2) ప్రభుత్వం గట్టికృషి చేసి ధరలను అదుపులోపెట్టాలనీ, (3) ధరలపెరుగుదల ననుసరించి అధికధరల అలవెన్సు కరువుభత్యం యివ్వాలనీ తీర్మానములు చేశారు.

మహాసభఅనంతరం కాకినాడలోని ముఖ్య వీధులగుండా గొప్పఊరేగింపు సాగింది.

.....

భువనగిరిలో శ్రీ సీతారామ కళ్యాణము, హనుమాన్ జయంతి

భువనగిరి, ఏప్రిల్ 7

భువనగిరి—గిరికి దక్షిణంవైపుఉన్న సీతారామాంజనేయ ఆలయములో 25 మార్చినుండి 1 ఏప్రిలువరకు సీతారామ కళ్యాణము హనుమాన్ జయంతి అతివైభవముగా జరిగినవి. ఇట్టి ఉత్సవమునకు శ్రీ ఆరూరులక్ష్మయ్య గుప్తగారు విద్యుచ్ఛక్తి దీపములతో ఆలయ సింహద్వారముల అలంకరణ కమ్మని విందుగా చేయించిరి. శ్రీ గద్దె నర్సయ్యగారు జయంతి సందర్భములో ఒక ట్యూబ్‌బల్‌బు సమర్పించినారు.

శ్రీ ఆంజనేయస్వామి వారలకు ప్రతిరోజు ఉదయము పూజా గం॥ 7 లకు జండావందనము గం॥ 8 లకు సహస్రనామ పూజా పగలు గం॥8లకు నేవేద్య ఊరేగింపు జరిగినవి. ఇట్టి వ్రతమునకు శ్రీ సీతారామ దేవస్థాన కమిటివారు అధ్యక్షులు శ్రీ ఆకిరేని సత్యనారాయణరావు అడ్వొకేటుగారు శ్రీ కొమ్మగాని చెత్తారిగారు, శ్రీ పబ్బా శ్రీశైలముగారు శ్రీ నాయికము లక్ష్మీనర్సయ్యగారు, శ్రీ పి. రామ్‌దాసుగారు, శ్రీమార్వడి ఆర్జున్‌లాలుగారు, శ్రీజి. యాదగిరిగారు స్వాములవారి కార్యములో పాల్గొని విజయవంతంగా నెరవేర్చినందులకు కార్యదర్శి శ్రీ దుగ్యాల జగన్నాథంగారు కృతజ్ఞతాభివందనముల తెలిపిరి.

వేసవి సెలవుల్లో వయోజన విద్యాతరగతులు

నిర్వహించే విద్యార్థులకు ఆర్థిక సహాయం

నల్లగొండ, ఏప్రిల్ 7

తిప్పర్తిలోని జిల్లా పరిషత్ హైస్కూలు వార్షికోత్సవాలకు నల్లగొండజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ జి ఎస్. రెడ్డి అధ్యక్షత వహిస్తూ వేసవి సెలవులలో వయోజన పాఠశాల తరగతులను నిర్వహించే విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయబడుతుందన్నారు. వారు వచ్చే విద్యాసంవత్సరంలో విద్యాసంస్థలకు జీతాలనుచెల్లించుకోడానికి వీలుగా యీ యేర్పాటు చేయబడుతదన్నా రాయన.

హైస్కూలులోని 10 మంది సీనియర్ విద్యార్థులు వయోజన విద్య విషయంలో ఉత్సాహంగా పని చేసే పక్షంలో గ్రామాలలోని కొన్నివందల మందిని వేసవి కాలంలో అక్షరాస్యులను చేయటానికి కొంతవరకైనా పిలేర్పడుతుందన్న అభిప్రాయాన్ని జిల్లా పరిషత్తు అధ్యక్షులు వ్యక్తపరచారు.

సేవాదృష్టితో యీ తరగతులను భారీయెత్తున నిర్వహించాలని విద్యార్థులకు ఆయన సహాయిచ్చారు

పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ లక్ష్మీనారాయణ పరిషత్ అధ్యక్షుడికి స్వాగతం చెప్పి డ్రాయింగ్, డ్రిల్ మాస్టర్లనునియమించాలనీ, సంస్థభవన నిర్మాణానికి, ఫర్నిచరుకు గ్రాంటులు యివ్వవలసిన అవసరాన్ని గురించి వివరించారు.

గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీనివాసరావు, అభ్యుదయ రైతు శ్రీ యం. లక్ష్మీనరసింహారావు సభలో ప్రసంగించారు.

అనుమానంపై పోలీసులచే అరెస్టు

హైదరాబాదు, ఏప్రిల్ 7

విజయవాడ పూర్ణానందం పేట బావురస్తుడు కొరిసెల్ అనే వ్యక్తి పని యేమీ లేకుండా అనుమానానికి తావిచ్చే విధంగా తిరుగుతున్నందుకు మొన్న హిమాయత్‌నగర్ పోలీసు అధికారులు అతనిని నిర్బంధములోకి తీసుకోవటం జరిగింది ఇతనిపై పోలీసులకు అనుమానం కలిగి సోదాచేయగా రూ. 5 వందలు విలువచేసే వస్త్రాలు దొరికినవి.

ఇతడు బట్టల దుకాణాలకు ఖరీదు చేసే మిషపై రోజూ వెళ్ళటం జరుగుచున్నది. దుకాణదారుడు అమ్మకంలో నిమగ్నుడై వున్నప్పుడు అనుమానితుడు నేర్పుగా ఎదుటవున్న చీరెలను తస్కరించేవాడట.

ఇప్పటికి 4 సార్లు యితడు నేరాలు చేసినట్లు కనుక్కోబడింది. ఈ వ్యవహారంలో యింకా దర్యాప్తు చేయబడుచున్నది.

వ్యభిచార నేరాలు

కరీంనగర్, ఏప్రిల్ 7

స్థానిక మున్సిఫ్ మేజిస్ట్రేట్, వ్యభిచార నిర్మూలన చట్టంక్రింద అరుగురు స్త్రీలపై పెట్టబడ్డ కేసులను విచారించి శిక్షార్హులైనప్పటికి వారిని మందలించి వదిలివేశారు.

కరీంనగర్ పోలీసు అధికారులు మొదటిసారి ఊరిలోని వ్యభిచార గృహాలపై దాడిచేసి ఆరుగురు ఆడవాళ్ళను అరెస్టుచేసి వారిపై ఛార్జిషీట్ పెట్టారు.

హరిజన దినోత్సవం

ఆదిలాబాద్, ఏప్రిల్ 7

ఆదిలాబాద్ మునిసిపల్ అధ్యక్షుడు శ్రీ రాములు అధ్యక్షతన సోషల్ సర్వీసు కార్యాలయములో హరిజన దినోత్సవసభ గత నెల 31న జరిగింది. డా॥ బాలస్వామి ఎం.ఎల్.ఏ మొదలైనవారు అస్పృశ్యతా నిర్మూలన ఆవశ్యకతను గురించి ఉపన్యసించారు.

ఆకాశవాణి మద్రాసు కేంద్ర కార్యక్రమ సలహా సంఘం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7

పార్లమెంటు సభ్యులైన శ్రీ ఎమ్ సత్యనారాయణ (మదాసు) ఆకాశవాణి మద్రాసు కేంద్రం కార్యక్రమ సలహా సంఘ సభ్యులుగా మరో రెండు సంవత్సరాలపాటు నియమితులైనారు.

వివిధ ఆకాశవాణి కేంద్రాలకు అనుబంధంగా ఉండే సలహా సంఘాలు ఆయా కేంద్రాలకు ప్రసారం నిమిత్తమై కార్యక్రమాలను రూపొందించడంలో సలహాలు ఇస్తూ ఉంటాయి.

ఉత్తమ గ్రామస్థాయి కార్యకర్త

కరీంనగర్, ఏప్రిల్ 7

భీమదేవరపల్లి పంచాయతీ సమితి బ్లాక్‌లోని ముల్కనూరు గ్రామానికి చెందిన యం. జాన్‌ను జిల్లాలో ఉత్తమ గ్రామ స్థాయి కార్యకర్త (విలేజి లెవెల్ వర్కర్)గా యెన్నిక చేసి రు. 2 వందలు విలువ కలిగిన పారితోషికం యివ్వటం జరిగింది.

ఈజిల్లాలో ముల్కనూరు ఆదర్శ గ్రామంగా గుర్తింపబడి 250 రూపాయలు ప్రభుత్వం బహుమానమిచ్చింది.

దక్షిణ వియత్‌నామ్ అధ్యక్ష ఎన్నికలు

ఈనెల 9వ తేదీన నిర్వహణ

సైగాన్, ఏప్రిల్ 7

ఐదు సంవత్సరాల కాలానికై అధ్యక్ష ఉపాధ్యక్షుల ఎన్నుకొనేందుకు ఈనెల 9వ తేదీన దక్షిణ వియత్‌నామ్‌లో ఎన్నికలు జరుపబడగలవు.

ప్రస్తుత అధ్యక్షఉపాధ్యక్షుల పదవీకాలము వచ్చే నెలతో పూర్తి అవుతుంది. దక్షిణ వియత్‌నామ్ దేశంలో వయోజన ఓటు హక్కు ప్రాతిపదికపై ఎన్నికలు జరుగుతుండటము ఇదే మొదటిసారి. దక్షిణ వియత్‌నామ్ జనాభా ఒక కోటి 20 లక్షలు అందు 70 లక్షల మంది ఓటింగుకు అర్హులు.

Today at
3-30, 6-30 & 9-30.
Warner Bros:
SUNRISE AT CAMPOBELLO
Greer Garson
TIVOLI
Secunderabad.
[Screen]

హెచ్చు తరగతులకు మాత్రమే

రేపు ఉ॥ 10-0 నుండి 1-0 మధ్యన

అడ్వాన్సు బుకింగ్

రాష్ట్రపతి బంగారు పతకంపొందిన

ఎల్. బి. ఫిలిమ్స్:

అనాథ

ఆంధ్ర ప్రదేశ్ గర్వించదగిన పూర్తి ఎయిర్ కండిషన్డు థియేటర్

జమరుద్ మహల్

హైద్రాబాద్ లో

14 వ తేదీన ప్రారంభం

రేట్లనివరములు;-

2-50, 2-00, 1-30, 0-74.

స్త్రీలకు మాత్రము అన్నితరగతుల యందు ప్రవేశము కలదని ప్రేక్షకులు గమనింతురుగాక.

(Trupix) అన్నపూర విడుదల.

హైద్రాబాద్ పిలుపు

మీ బాధల నివారణ కొఱకు

(హైద్రాబాదులో ఒక రోజు ఎక్కువ ఉండెదరని గమనించగలరు



కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ని

సంప్రదించండి.

గుండెజబ్బు, నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు, నెత్తురు చెడిపోవుట, మతిభ్రమ, హిస్టీరియా, మధుమేహము, లుకోడర్మా, బోదకాళ్ళు, భగందరవ్యాధి, ఉబ్బసము, మూలవ్యాధి, సినస్ మొదలగుదీర్ఘవ్యాధుల నిర్మూలనకు.

హైద్రాబాదు నందు ప్రతి నెల 10 వ తేదీ (ఉ॥ 10-0 నుండి 1-0 గం॥ మరియు సా॥ 4-0 నుండి 7-0 గం॥) తాజ్‌మహాల్ హోటల్, కింగ్‌కోఠిరోడ్. (ఫోన్: 5591)

11 తేది ఉ॥ 7-30 నుండి 12-30, సా॥ 4-0 నుండి 6-0 గం॥

పై సమయముల గమనించి వారి సలహాపొందండి.

నిర్ణీతకాలం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు.

NAVARATNA KALPA Pharmacy, Jullundur City (India)

6 వ సంయుక్త వారము

బాసుచిత్రా మందిర్స్:

గర్ల్ ఫ్రెండ్

తా: కిషోర్ కుమార్, బిపిన్‌గుప్త, వహీదారహమాన్, ధుమల్, నజీర్‌హుస్సేన్, జైశ్రీరామ్.

దీపక్ హైద్రాబాద్. **ప్రకాష్** మంగల్‌హాట్.

చిత్రా-సికింద్రాబాద్

ఆటలు: 3-30 6-30, 9-30 గం॥

దీపక్‌లో ఎలిజబెత్ రాణి ఇండియా పర్యటన రీల్ గేవాకలర్‌లో చూపబడుచున్నది.

(Nima) -దిల్‌షాద్ విడుదల

నేటి రాత్రి నేటి రాత్రి

జెమినీ వారి

ఘుంఘట్

(హిందీ)

తా: వీనారాయ్, ఆషాపరేఖ్, భారత్ భూషణ్, ప్రదీప్ కుమార్, ఆగ, కన్హయ్యలాల్, మినో మంతాజ్.

బసంత్ హైద్రాబాద్ (కాచిగూడ బస్‌స్టాప్‌వద్ద) **జంతా** సికింద్రాబాద్

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30. నేడు 3 ఆటలు: 3-15, 6-15, 9-15

బసంత్ టాకీస్‌లో ఆటలసమయాల్లో ఉన్నతతరగతులకు అడ్వాన్సుబుకింగ్.

(Bahar)

నేటి రాత్రి నేటి రాత్రి

షరద్ ప్రొడక్షన్స్: **సారంగ**

తా: సుదేశ్‌కుమార్, జయశ్రీగాడ్‌కర్, నీలోఫర్, బి. ఎం. వ్యాస్,

సంగీతం: సరార్ మలిక్.

రాయల్ హైద్రాబాద్. **మనోహర్** సికింద్రాబాద్.

ఆటలు: 3-30, 6-30 మరియు 9-30 గం॥

(Nima) —రాజశ్రీ విడుదల.

నందనోద్యానములో వసంతశోభ



ఉత్పత్తిచేయువారు :

బాటా షూ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్

చూపులందు మంచిది
నడచుటకు మంచిది
మన్నుటలో మంచిది

Edited [illegible] Published by N. Narotham Reddy [illegible] Golconda Publication Ltd Coln [illegible] Printing Press Hyderabad (A. P.)